

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శుక్రవారం
31-5-2024
పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

జవహర్ రెడ్డి బినామీలు వీరే..!

- లీగల్ నోటీసులకు భయపడేది లేదు
- వీరి ఆస్తులతో బహిరంగ చర్చకు సిద్ధమా...
- దళితుల పొట్టకొట్టి సెటిల్‌మెంట్లు

జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండ్

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే ఎస్ జవహర్ రెడ్డి ఉత్తరాంధ్రా జిల్లాలలో 596 జీ వో ను సాకుగా చేసుకొని బినామీల ద్వారా వందల ఎకరాల భూములను కొట్టేశారనే ఆరోపణలను రుజువు చేసేందుకు సిద్ధమని, ఆయన ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడేదే లేదని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ స్పష్టం చేశారు. గురువారం విశాఖలో విలేకరులతో మాట్లాడుతూ అన్నవరం సమీపంలోని ఏ 1 హోటల్ అధినేత చోడ్రాజు సత్య కృష్ణంరాజు, విశాఖ కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పేరిచర్ల శ్రీనివాసరాజులు జవహర్ రెడ్డికి బినామీలుగా వ్యవహరించారని అన్నారు. సూర్రెడ్డి త్రిలోక్ జవహర్ రెడ్డి వ్యవహరాలకు బ్రోకర్ అని చెప్పారు. వందల కోట్ల లావాదేవీలు, వందల ఎకరాల వ్యవహారాలు చోడ్రాజు సత్య కృష్ణంరాజుతో జవహర్ రెడ్డి చేయడం వల్లే గత నెల 17 వ తేదీన కృష్ణంరాజు దురదృష్టవశాత్తు కాన్సర్‌తో మరణిస్తే జవహర్ రెడ్డి ఆఘమేఘాల మీద అన్నవరం వచ్చారని చెప్పారు. జవహర్ రెడ్డి చనిపోయిన రోజు కుటుంబం మీద ఎటువంటి సానుభూతి చూపకపోగా, లావాదేవీలకు సంబంధించిన సెటిల్ మెంట్ల కోసం తీవ్ర వత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. జవహర్ రెడ్డి వేధింపుల నుంచి రాజు కుటుంబానికి రక్షణ కల్పించాల్సిన అవసరం వుందని చెప్పారు.

ఎర్రమట్టిదిబ్బల కబ్జా పాపం జవహర్ రెడ్డిదే...!

విశాఖ లోని చారిత్రాత్మక ఎర్రమట్టిదిబ్బల ప్రాంతానికి డీ పట్టాలు ఇచ్చి వాటిని కాజేసిన మిగతా 2లో

ఎస్డీసీ కార్యాలయంలో అనధికార వ్యక్తి 'కీ'లకం

- అధికారిక కార్యాలయంలో అనధికార పెత్తనం -ఎస్.డి.సి లో తిష్టవేసిన ప్రయివేటు వ్యక్తి
- కంప్యూటర్ ఆపరేటర్ ముసుగులో కలెక్షన్ల పర్వం

గాజువాక, మే 30, మేజర్‌న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ భూముల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డి సి)కార్యాలయానికి ప్రస్తుతం రక్షణ కరువయ్యింది. భూములను ప్రయివేటు పరం కాకుండా కాపాడాల్సిన ఆ కార్యాలయం ప్రస్తుతం ప్రయివేటు వ్యక్తి చేతిలో కొట్టుమిట్టాడుతోంది. కంప్యూటర్ ఆపరేటర్ ముసుగులో కోట్లాది రూపాయల కలెక్షన్లకు పాల్పడుతున్న అనధికార వ్యక్తి పెత్తనం సాగిస్తున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం ఉక్కు నిర్వాసిత గ్రామాలు ఇచ్చిన భూములను పరిరక్షించుకోవాల్సిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అధికారులు మామూలు మత్తులో పడిపోయి అనధికార వ్యక్తులతో చేతులు కలిపి భూముల పరిరక్షించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వాసిత గ్రామాల్లో ప్లాంట్ భూములరేట్లు విపరీతంగా పెరగటంతో ఖాళీ స్థలాలు కబ్జాబాబులు జోరుగానే కబ్జా చేస్తున్నారు. ఉక్కు పరిశ్రమకు చెందిన భూములను పరిరక్షించేందుకు స్టీల్ ప్లాంట్ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసినప్పటికీ భూములను పరిరక్షించడంలో కార్యాలయం అధికారులు దళారులతో చేతులు కలుపుతున్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో పనిచేసే సదరు కార్యాలయానికి అవినీతి మకిలీ పట్టిందన్న ఆరోపణలు మిగతా 2లో

పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ

జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి ప్రతినిధి, మే 30, మేజర్‌న్యూస్: పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూన్ 4వ తేదీ ఉదయం గం.8-00లకు ఓట్ల లెక్కింపు ప్రారంభమౌతుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందన్నారు. జల్లాలో గల 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు స్థానానికి శంకరంలో గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ లో జరుగుతుందన్నారు. ప్రశాంత చిత్తంతో, ధృడ సంకల్పంతో ఓట్ల లెక్కింపుకు సిద్ధమవ్వాలన్నారు. ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా మానసిక సంతులనం పాటిస్తూ పూర్తిగా ప్రక్రియపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికీ ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు, పార్లమెంట్ హాల్ కు 14 టేబుళ్ళు లెక్కింపునకు వుంటాయన్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ , మైక్రో అబ్జర్వర్ మిగతా 2లో

దక్షిణలో వంశీ పగటి కలలు కంటున్నాడు..!

- నోటికి వచ్చినట్టు మాటాడితే ఊరుకునేది లేదు -తూర్పులో పోటీ చేసి ఎన్ని ఆపసోపాలు పడ్డావో అందరికీ తెలుసు -ఫలితాలు వచ్చే రోజు దగ్గర్లోనే ఉంది -త్వరలోనే బుద్ధి చెప్పే రోజులు వస్తాయ్ -వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: దక్షిణ నియోజక వర్గంలో గెలుస్తానని జనసేన అభ్యర్థి వంశీ కృష్ణ యాదవ్ పగటి కలలు కంటున్నారని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు అన్నారు. వైఎస్ఆర్‌సీపీ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి 5 ఏళ్ల పాలనను ప్రజలు చూశారని, వైసీపీ పార్టీ నుంచి వదిలి వెళ్లిన వంశీ జగన్ ను పట్టుకుని తన నోటికి వచ్చే విధంగా మాట్లాడటం సరైనది కాదన్నారు. వంశీ...ముందు మీరు ఎక్కడ నుంచి వెళ్లారో తెలుసుకోండి...వంశీ కి అనేక రకాల పదవులు ఇచ్చి జగన్ గౌరవించారు....ఈస్ట్ నుంచి ఎంఎల్ఏ గా ఇస్తే ఎలా అభాసుపాలు అయ్యారో అందరికి తెలుసునని...వైసిపి లో ఆయనకు నప్పక ఆయన కోరికలు తీర్చాలంటే అవి కల గానే మిగిలిపోతాయని...ఆయన సౌత్ లో గెలుస్తారని పగటికలలు కంటున్నారని విమర్శించారు. వైసిపి నుంచి వెళ్లి ఈ రోజు ఎంఎల్ఏ టికెట్ ఇచ్చారని అనేక రకాలుగా మాట్లాడుతున్నారని...జూన్ 4 వ తారీఖు ఇంకా ఎన్నో రోజులు లేవు అని గుర్తు చేశారు. ఫలితాలు వచ్చిన తర్వాత అసలు సంగతి ఏంటో తేలిపోనుందని చెప్పారు. మా నేత జగన్ సింగిల్ గా వచ్చి సోనియా ను ఢీ కొట్టి 2019 లో ఆయన విజయం సాధించారని, మూడు పార్టీలు కలిపి...మళ్ళీ అధికారం లోకి వస్తాం అని అనుకుంటున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ వైపు బయట దేశాలు చూసే విధంగా జగన్ మోహన్ రెడ్డి పాలన సాగించారన్నారు. అలాంటి వ్యక్తిని పట్టుకుని అనేకరకాల మిగతా 2లో

నా మొగుడు.. నాకే సొంతం!

భర్త కార్యాలయం వద్ద మిస్ వైజాగ్ నక్షత్ర ఆందోళన

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: తన భర్త తనకు కావాల్సిందేనని, తనను కాకుండా వేరే మహిళతో ఉండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నానని మిస్ వైజాగ్ నక్షత్ర గురువారం ఆందోళనకు దిగింది. తనకు విడాకులివ్వకుండా మరో మహిలను పెళ్లి చేసుకుని కాపురం చేస్తున్నాడంటూ నిరసనకు దిగింది. ఆమె రాకతో భర్త తేజా షాక్‌కు గురయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. నక్షత్ర, తేజ మధ్య 2013లో స్నేహం కుదిరింది. ఓ సినిమా షూటింగ్‌లో వీరి మధ్య పరిచయం నెలకొంది. ఈ క్రమంలో 2017లో వీరిద్దరు ప్రేమ పెళ్లి చేసుకున్నారు. ఇదిలా ఉంటే వీరిమధ్య మనస్పర్థలు రావడంతో ఒకరిపై ఒకరు నిందించుకుంటూ వచ్చారు. కేసు కోర్టులో పెండిరగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో మరో స్త్రీతో రూంలో ఉండగా మిస్ వైజాగ్ నక్షత్ర వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది.

అమ్మాయిల్ని ట్రాప్ చేస్తాడు: నక్షత్ర

తన భర్త తేజ పబ్జీ ద్వారా అందర్నీ మిగతా 2లో

పొరపాట్లు తావివ్వకుండా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్

శ్రీకాకుళం, మే 30, మేజర్‌న్యూస్: పొరపాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులు నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్ఓలు, ఎఆర్ఓలు, సూపర్వేజర్లుకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై ఆచరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల 2024 సంబంధించి జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించిన అందరికి ధన్యవాదాలని తెలిపారు, ఎన్నికల నిర్వహణ స్ఫూర్తితో ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. జూన్ 4న ఉదయం 6 గంటలకు శివాని ఇంజనీరింగ్ కళాశాల కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని అనంతరం 8 నియోజకవర్గాల కౌంటింగ్ మిగతా 2లో

31న జీవీఎంసీ జోన్ -2, 3లో

పలు ప్రాంతాలకు తాగు నీటికి అంతరాయం

ప్రకటించిన 'మహా' అధికారులు



విశాఖపట్నం,, మే 30, మేజర్‌న్యూస్: ఈ నెల 31న జీవీఎంసీ జోన్ - 2, 3లో పలు ప్రాంతాల్లో తాగు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని జీవీఎంసీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. టీఎస్సార్ ప్రాంగణంలోని కొమ్మాది పంపు హౌస్‌కు సంబంధించి పంప్ సెట్ మరమ్మతులు పూర్తి కానందున ఈ అంతరాయం తప్పదని, శుక్రవారం తాగు నీటికి అంతరాయం ఏర్పడనుందని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎన్ రవి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

జోన్-2 పరిధిలో

జీవీఎంసీ రెండో జోన్ పరిధిలోని 9, 10 వ వార్డులకు సంబంధించి అన్ని ప్రాంతాలతో పాటు చిన గదిలి, పెదగదిలి, సూర్యతేజ నగర్, గాంధీనగర్, బాలాజీ నగర్, అన్న నగర్, పాత ఆరిలోవ, సాలిపేట, సాగర్ నగర్, గుడ్లవానిపాలెం, సుభాష్ నగర్, వివేకానంద నగర్, తాటిచెట్ల పాలెం, దసపల్లా లే అవుట్, రాజీవ్ నగర్, రెడ్డీస్ కాలనీ, పెద్ద రుషికొండ, చిన్న రుషికొండ, ఎండాడ ఎస్సీ బీసీ కాలనీల్లో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

జోన్ - 3 పరిధిలో..

జీవీఎంసీ జోన్ - 3 పరిధిలోని ఎంవీపీ సెక్టార్ 1 నుంచి 12వ వార్డుల్లో మొత్తం అన్ని ప్రాంతాల్లోనూ తాగు నీటికి అంతరాయం తప్పదని ఎస్ఈ రవి స్పష్టం చేశారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. ఇదిలా ఉంటే అత్యవసర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ఉంటుందన్నారు.

ఓట్ల లెక్కింపులో సీక్రసి అఫ్ ఓటింగ్‌ను పాటించాలి

- నిబంధనలన్నిటినీ పూర్తిగా అవగాహన చేసుకోవాలి -విజయనగరం రిటర్నింగ్ అధికారి కె.కార్తీక్

విజయనగరం బ్యూరో, మే 30, మేజర్‌న్యూస్: విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాలకు మరియు పార్లమెంట్ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ కు జె ఎన్ టి యు జివి లో జూన్ 4 వ తేదీన ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభం అవుతుందని, సిబ్బంది 6 గంటలకే రిపోర్ట్ చేయాలనీ విజయనగరం రిటర్నింగ్ అధికారి కె. కార్తీక్ తెలిపారు. మొదట పోస్టల్ బాలెట్ లెక్కింపు జరుగుతుందని, అరగంట తర్వాత ఈ వీ ఎం ల లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. లెక్కింపు పూర్తయ్యే వరకు టేబుల్ వద్ద నుండి సిబ్బంది వెళ్లకూడదని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్ కు వేర్వేరుగా పోస్టల్ బాలెట్ నకు, ఈ వీ ఎం ల కౌంటింగ్ కు వేర్వేరుగా ఏర్పాటు చేయడం జరిగిందని, విజయనగరం పార్లమెంట్ కు సంబంధించిన పోస్టల్ బాలెట్ కౌంటింగ్ లెండి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని తెలిపారు. జె.ఎన్ టి యు జివీ లో జరిగే ఓట్ల లెక్కింపు సిబ్బందికి గురువారం కలెక్టరేట్ ఆడిటోరియం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి మరియు రిటర్నింగ్ అధికారి కార్తీక్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో ప్రధానంగా పాటించ వలసిన అంశం సీక్రసి అఫ్ ఓటింగ్ అని, ముఖ్యం గా పోస్టల్ బాలెట్ కౌంటింగ్ లో ఓటరు వివరాలను వెలువరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఈ వీ ఎం ల కౌంటింగ్ కోసం ప్రతి టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్వైజర్ ,(గజెటెడ్), ఒక కౌంటింగ్ అసిస్టెంట్ , కౌంటింగ్ స్టాఫ్ ఒకరు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, అదే విధంగా ప్రతి టేబుల్ వద్ద పోస్టల్ బాలెట్ కోసం ఒక సహాయ రిటర్నింగ్ అధికారి, ఒక కౌంటింగ్ మిగతా 2లో

జవహర్ రెడ్డి బినామీలు వీరే..!

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి కూడా జవహర్ రెడ్డేనని పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే పేరిచర్ల శ్రీనివాస రాజు ద్వారా ఎర్రమట్టి దిబ్బలు ఉన్న నిడిగట్టు, నేరెళ్లవలస లలో వంద ఎకరాల డీ పట్టాలను అమాయక దళితుల నుంచి బలవంతంగా అగ్రిమెంట్లు చేయించుకొన్నారని చెప్పారు. విశాఖ ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పనిచేసిన మంత్రి మేరుగు నాగార్జునకు ఇందులో కొన్ని భూములకు అగ్రిమెంట్లు వుండడంతో రెండు పార్టీలు దళితుల పొట్టగొట్టి సెటిల్ చేసుకొన్నారని ఆరోపించారు. ఈ భూముల విలువే వందల కోట్ల రూపాయలని చెప్పారు.

బినామీ ఆస్తులు ఇవే...!

సత్య కృష్ణంరాజులు విశాఖ లో తమకు బినామీ అయిన శ్రీనివాసరాజు వద్ద కోట్ల లో పెట్టుబడులు పెట్టారని చెప్పారు.కాపులుప్పాడ సర్వే నెంబర్.16, 39 ల్లోని 45 ఎకరాల్లో కృష్ణంరాజు, శ్రీనివాసరాజులు వేసిన లే అవుట్ ఇందులో ఒకటని అన్నారు. కొమ్మాది చైతన్య కళాశాల సమీపంలో రెండు ఎకరాల భూమి, ఎండాడలో పది వేల గజాల భూమి జవహర్ రెడ్డి కి చెందినవని, ఆయన బినామీల ఆధీనంలో ఉన్నాయని ఆరోపించారు.

భోగాపురం విమానాశ్రయం చుట్టూ, ఆనందపురం, భీమలి, పద్మనాభం, పూసపాటిరేగ మాడలాలలో వందల ఎకరాలు డీ పట్టా భూములను జవహర్ రెడ్డి కొట్టేశారని ధ్వజమెత్తారు. దమ్ముంటే ఈ సీ లు , సర్టిఫైడ్ కాపీల సైట్ తెరవండి జవహర్ రెడ్డి వేల కోట్ల భూ దందా బయటపెట్టగానే రాష్ట్ర స్టాంపులు , రిజిస్ట్రేషన్ల శాఖ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందుబాటులో వుండే 'ఐ జీ ఆర్ ఎస్ ' సైట్ ను మూసేసిందని ఆరోపించారు. లీగల్ గా ఫైట్ చేస్తానని పదే పదే ప్రకటనలు చేసే జవహర్ రెడ్డి నిజాయితీ పరుడే అయితే, దమ్మూ ధైర్యం వుంటే రాష్ట్ర పరిపాలనా విభాగం అధిపతి హోదాలో ముందు ఈ సీలు, సర్టిఫైడ్ కాపీలు కనిపించే వెబ్సైట్ ను ఓపెన్ చేయించాలని మూర్తి యాదవ్ సవాల్ విసిరారు. ఇప్పుడు సైట్ అప్డేట్ లు ఏమీ లేవని, కేవలం జవహర్ రెడ్డి తన భాగోతం బటయపడకుండా వుండేందుకు భయంతో ఈ సైట్ ను మూసేయించారని ధ్వజమెత్తారు.

జీవో ను రద్దు చేయండి...వ్యవసాయానికే భూములనే షరతు పెట్టండి...!

రాజ్యంగ స్ఫూర్తికి, 1977 చట్టానికి విరుద్ధంగా దళితుల చేతుల్లోని భూములను డబ్బు ఉన్న వారికి బదలాయించే జీ వో 596 ను వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. దళితుల సంక్షేమం ద్రుష్ట్యా ఈ జీ వో క్రింద జరిగిన లావాదేవీలను అబయస్స్ లో పెట్టాని కోరారు. అసులు దళితులు, బీసీల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని వ్యవసాయ అవసరాలకే వాడాలని, అందుకు విరుద్ధంగా జవహర్ రెడ్డి నేత్రుత్వంలోని అధికారులు రియల్ ఎస్టేట్ కు భూములు బదిలీ అవుతుంటే చూస్తూ ఎలా ఉన్నారని ప్రశ్నించారు. ఈ భూ కుంభకోణం దేశంలోనే అతి పెద్దదని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఇందుకు సూత్రదారి అని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి జవహర్ రెడ్డిని తప్పలించాలని ,ఎన్నికల సంఘం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వాస్తవాలను ద్రుష్టిలో వుంచుకోని ఈ కుంభకోణంపై సీ బీ ఐ విచారణకు ఆదేశించాలని డిమాండు చేశారు.

ఎస్డీసీ కార్యాలయంలో అనధికార వ్యక్తి 'కీ'లకం

(మొదటి పేజీ తరువాయి)

నానాటికీ ఎక్కువవుతున్నాయి. భూములను పరిరక్షించాల్సిన ఆ కార్యాలయ అధికారులే ప్రయివేటు వ్యక్తులు, రాజకీయ నాయకులతో చేతులుకలిపి భూములను భక్షించేస్తున్నారన్న అపవాదులూ లేకపోలేదు. అపవాదులతో మాకేంటి అక్రమార్జనే ముఖ్యమనే రీతిలో ఆ కార్యాలయ పనితీరు ఉంటుందన్న ఆరోపణలకు మరింత బలాన్ని చేకూర్చేవిధంగా ప్రస్తుతం సదరు కార్యాలయంలో తిష్టవేసిన ఓ అనధికార వ్యక్తి వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పెదగంట్యాడ, నడుపూరు, వడ్లపూడి, అగనంపూడి తదితర ప్రాంతాల్లో స్టీల్ ప్లాంట్ భూములకు పరిరక్షణ కరువైంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న దళారులు స్టీల్ ప్లాంట్ ఎస్ డి సి కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, అనధికార వ్యక్తితో కుమ్మక్కై ఆర్ నెంబర్లు మార్పులు చేసి స్టీల్ ప్లాంట్ భూములు కబ్జా చేస్తున్నారు. భూములు కబ్జాలు అయినప్పటికీ ఎస్ డి సి కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయలను అర్జించుకుంటున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండే కార్యాలయంలో అనధికార వ్యక్తి పెత్తనం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుందనే చెప్పాలి. ప్రభుత్వపరంగా ఎటువంటి అధికారం లేకపోయినా పైకి కంప్యూటర్ ఆపరేటర్ గా చెప్పుకుంటూనే ఉక్కుభూముల కబ్జాకథలను రక్తికట్టించటం నుంచీ కమీషన్ల వసూలువరకూ అన్నీ తానై వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఇవన్నీ చాలవన్నట్లు చాలాకాలంగా ఇక్కడే తిష్టవేసిన సదరు వ్యక్తి కార్యాలయానికి చెందిన కోర్టువ్యవహారాలలోనూ తానే కీలకంగా వ్యవహరిస్తుంటారని భోగట్టా. స్టీల్ ప్లాంట్ భూములకు సంబంధించిన ఫైళ్లను సైతం సదరు అనామక వ్యక్తే కోర్టుకు తీసుకొని వెళుతున్నారంటే ఆ కార్యాలయంలో పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. కాసుల మత్తులో కళ్లుమూసుకుపోయిన అక్కడి కార్యాలయ అధికారుల కారణంగా ఉక్కుభూముల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన కార్యాలయానికే ప్రస్తుతం రక్షణ కరువయ్యిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.విశాఖ స్టీల్ ప్లాంట్ భూముల పరిరక్షణ కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాల పట్ల జిల్లా కలెక్టర్,కమీషనర్ తక్షణమే స్పందించి ఎస్.డి.సి లో ప్రయివేటు పెత్తనానికి చెక్ పెట్టి అవినీతికి సహకరిస్తున్న అక్కడి అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు ప్రజా సంఘాల నాయకులు కొడుతున్నారు.

పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఒక బృందంగా విధులు నిర్వహిస్తారన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్లను తీసుకు వస్తారని వారికి డ్రెస్ కోడ్ ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూములను పోటీ అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో తెరవాలని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలట్ కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ వుంటారని చెప్పారు. ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లెకింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సితో నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను రిటర్నింగ్ అధికారికి అప్పగించాలన్నారు. కంట్రోల్ యూనిట్లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కంట్రోల్ యూనిట్లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలన్నా రు. కంట్రోల్ యూనిట్లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సీలో నమోదైన ఓట్లను ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్స్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ లెకింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దన్నారు. అధికారులు కౌంటింగ్ ప్రక్రియలో ఓటు నమోదు వివరాలకు సంబంధించి గోప్యత పాటించాలని ఆదేశించారు. వీవీ ప్యాట్ స్లిప్పుల లెకింపు అప్రమత్తంగా చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్లిప్పులను బ్లాక్ కవర్లలో భద్రపర్చి సీల్ చేయాలని, ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని మొత్తం వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. ఆర్వో అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బయటికి వెళ్లకూడదని పేర్కొన్నారు. ఏజెంట్లు వారికి కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే ఉండాలని, చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించి మాత్రమే లోనికి అనుమతి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ జి.ఎం. కె.జయంతి, డిఎల్.డివో నాగలక్ష్మి, డిఎల్.పి.వో. కుమార్ కౌంటింగ్ సూపర్ వైజర్లు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణలో వంశీ పగటి కలలు కంటున్నాడు..!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. వైసిపి పార్టీ నీకు ఏం అన్యాయం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ ఎంపీ గా బొత్స ఝాన్సి గెలవడం ఖాయమని, ఇప్పటికైనా వైసిపి పై ఆరోపణలు చేయడం తగ్గించాలన్నారు. ఈరోజు జనసేన లో ఉన్నావ్ రానున్న రోజుల్లో ఇంకే పార్టీలోకి వెళ్తావు...2024 లో జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం... విశాఖ నుంచి జూన్ 9 న ప్రమాణస్వీకారం చేయడం ఖాయం...ఆంధ్ర ప్రజలు జగన్ వైపు ఉన్నారు... అతి తక్కువ రోజుల్లోనే ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బోని శివరామకృష్ణ, వంకాయలు మారుతి ప్రసాద్, అప్పన్న తదితరులు పాల్గొన్నారు

నా మొగుడు.. నాకే సొంతం!

(మొదటి పేజీ తరువాయి)

ఆకట్టుకుని అమ్మాయిల్ని ట్రాప్ చేస్తాడని మీడియా ఎదుట ఆరోపించింది. రోజుకో వర్జిన్ కావాలంటూ వేధిస్తుండడంతో తాను కేసు కూడా పెట్టానని స్పష్టం చేసింది. ఇక్కడ వేరే అమ్మాయితో ఉండగా తాను రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నానని తెలియజేసింది. నేవల్ డాక్‌యార్డ్‌లో ఆయన సస్పెండయ్యాడని తెలిపింది.

అంతా అబద్ధం: తేజ

2017లో తనకు, నక్షత్రకు పెళ్లి జరిగిందని, నక్షత్ర తరపు వాళ్లంతా తనపై తప్పుడు కేసు బనాయించారని, ఆ కేసు కోర్టులో పెండిరగ్‌లో ఉందని తేజ తెలిపాడు. తాను తన కార్యాలయంలో ఉండగా నక్షత్ర వచ్చి ఆందోళనకు దిగిందన్నాడు. ఇది తన ఇల్లు కాదని, సినిమా ఆఫీస్ అని, ఆడిషన్స్ జరుగుతుండడంతో ఎంతోమంది వస్తున్నారని స్పష్టం చేశాడు.

పారపాట్లు తావివ్వకుండా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు

(మొదటి పేజీ తరువాయి)

హాళ్లలో ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ హాలు వద్ద ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఇందుకోసం పార్లమెంట్ కి 30టేబుళ్ళు, అసెంబ్లీకి 3 లేక 4 టేబుళ్ళు ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో టేబుల్ కు 500 చొప్పున పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్ కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరఫున కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఆయన వివరిస్తూ ఇందులో రెండు కవర్లు ఉంటాయని, బయటి కవర్ ని ఫారం 13-సి గా పిలుస్తారని, దానిని తెరిచిన తర్వాత రెండు డాక్యుమెంట్లు ఉంటాయని, అందులో ఒకటి డిక్లరేషన్ 13-ఏ, ఇంకొకటి 13-బి కవరులో వాస్తవ పోస్టల్ బ్యాలెట్ ఉంటుందన్నారు. డిక్లరేషన్ 13-ఏ లో తప్పనిసరిగా ఓటరు సంతకం చేసి ఉండాలని, దానితోపాటు గెజిటెడ్ అధికారి ధృవీకరించి సంతకం చేసి స్టాంపు వేయడం లేదా హోదాని రాసి ఉండాలని, అలా ఉంటేనే అది చెల్లుబాటు బ్యాలెట్ ఓటుగా పరిగణించాలన్నారు. చెల్లుబాటుకాని ఓట్లు ఏవైనా ఉంటే 13-సి కవర్లో ఉంచి తిరస్కరిస్తూ వేరుగా పెట్టెలో ఉంచడం జరుగుతుందన్నారు. ఓట్లు లెక్కింపు కేంద్రంలో కి సెల్ ఫోన్స్ కు అనుమతిలేదన్నారు. లెక్కింపు ప్రక్రియలో సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన ఆయా విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఓట్లు లెక్కింపు కేంద్రంలోకి ఆర్ ఓ లు, ఎన్నికల పరిశీలకులు మాత్రమే సెల్ ఫోన్స్ తీసుకెళ్ల వచ్చని, మిగిలిన అధికారులు, సిబ్బంది ఎవ్వరు కూడా కౌంటింగ్ కేంద్రం లోని సెల్ ఫోన్స తీసుకెళ్లారాదని, అక్కడ సెల్ ఫోన్స్ కోసం ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా తరగతులలో జాయింట్ కలెక్టర్, ఆముదాలవలస రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియకు అందరు సహనంతో, సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఎటువంటి సొంత ఆలోచనలకు తావులేదన్నారు. ఈ శిక్షణా తరగతులలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, నరసన్నపేట, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సుదర్శన్ దొర, డాక్టర్ భరత్ నాయక్, అప్పారావు, సి.హెచ్. రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహనరావు, నోడల్ అధికారులు జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, నోడల్ అధికారి ఎన్.బాలాజీ, మాస్టర్ ట్రైనర్లు శేషగిరి, మెప్మా పిడి కిరణ్ కుమార్, ఓట్లు లెక్కింపు సహాయ రిటర్నింగ్ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు హాజరైయారు.

ఓట్ల లెక్కింపులో సీక్రసి అఫ్ ఓటింగ్‌ను పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

సూపర్ వైజర్ (గజెటెడ్) , ఇద్దరు కౌంటింగ్ అధికారులు (గజెటెడ్) , ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. అదే విధంగా ఈటిపిబీస్ కు సంబంధించి ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్ , ఒక అసిస్టెంట్, ఒక ఎ ఆర్ ఓ ఉంటారని అన్నారు. అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లను కౌంటింగ్ ప్రక్రియ ను పర్యవేక్షించడానికి అప్పాయింట్మెంట్ లెటర్ ఉన్నవారిని మాత్రమే ఆర్ ఓ అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రంకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్ళుటకు సిబ్బందికి, ఏజెంట్ల కు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ పోస్టల్ బాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో కేంద్రం లో నాలుగు టేబుల్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా పార్లమెంట్ పోస్టల్ బాలెట్ ఓట్ల లెక్కింపు కోసం 20 టేబుల్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వీ ఎం ల ఓట్ల లెక్కింపు కేంద్రం లో వరుసకు ఏడు చొప్పున మొత్తం 14 టేబుల్ల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏయే బ్లాక్ లలో ఏయే నియోజకవర్గాల లెక్కింపు జరుగుతుందో అందరికీ అర్థం అయ్యేలా సైన్ బోర్డు లను స్పష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రాలలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదని, మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు తదితర ఏ ఎలక్ట్రానిక్ పరికారంను అనుమతించడం జరగదని, ఏజెంట్లు పెన్ను, పెన్సిల్, 17 సి ఫారం, తెల్ల కాగితం మాత్రమే వారితో తీసుకు రావాలని అన్నారు ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

మాఫియా మెడలు వంచే 'డర్టీ ఫెలో'

- హీరో శాంతి చంద్ర
- విశాఖలో చిత్ర యూనిట్ సందడి

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: డర్టీ ఫెలో సినిమా యూనిట్ గురువారం విశాఖలో సందడి చేసింది. జీ.భద్రకాళి సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్ టైన్ మెంట్స్ పతాకంపై నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24 న విడుదల అయ్యి విజయవంతంగా ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా సినిమా హీరో శాంతి చంద్ర, ఇతర నటులు సిమిరిథి బటీజ, నిటేష రంగ్వాలా, దీపికా సింగ్ , పొట్టి మూర్తి గురువారం మద్దిలపాలెం సి ఎం ఆర్ సెంట్రల్ లో జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. హీరో శాంతి చంద్ర మాట్లాడుతూ, చిత్ర ప్రమోషన్ కోసం విశాఖ వచ్చాం. డర్టీ ఫెలో బ్రాండ్ చేశాను అని చిత్ర డైలాగ్ చెప్పారు. అన్ని పాత్రలు అలరిస్తాయి. అన్ని పాత్రలకు ప్రాధాన్యత వుంది అన్నారు. మాఫియా డాన్ తండ్రి పాత్రలో చేశారు అన్నారు. ఒక రకంగా ఆయనే ఈ చిత్రం హీరో అన్నారు. హీరో మాఫియా మెడలు ఎలా వంచాడు అన్నది సినిమాలో చూడాలి అన్నారు. విశాఖ నుంచి ఒక యాక్షన్, రొమాంటిక్ ఎంటర్ టైనర్ సినిమా తీశాం అన్నారు. తరువాత టోర్ అన్న సినిమా చేస్తున్నాను అన్నారు. దర్శకుడు ఆదారీ మూర్తి సాయి మాట్లాడుతూ, చిత్రం టైటిల్ కి హీరో పూర్తి న్యాయం చేసారు. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తీశాం అన్నారు. చిత్రం టైటిల్ ఎందుకు డర్టీ ఫెలో పెట్టమో చిత్రం చూస్తేనే అర్థం అవుతుంది అన్నారు. హీరోయిన్‌జి సిమ్రిత మాట్లాడుతూ, శాంతి చంద్ర రియల్ లైఫ్ హీరో అని కొనియాడారు. హీరోయిన్‌జి దీపికా సింగ్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నటించడం మంచి అనుభూతి కలిగింది అన్నారు. డర్టీ ఫెలో చిత్రం టైటిల్ సాంగ్ కి హీరో, హీరోయిన్లు డ్యాన్స్ చేసి అలరించారు. చిత్ర నటుడు కుమరం మాట్లాడుతూ, నా హీరో పెద్ద లోడు అని చమత్కరించారు. గత 15 ఏళ్లుగా హీరోతో అనుబంధం వుంది అన్నారు. దర్టీ ఫెలో సినిమా ప్రభాస్ బిల్లా సినిమా గుర్తు వస్తుంది అని తెలిపారు. సినిమా చాలా బాగుంది అని కొనియాడారు. టాలివుడ్ దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర శంకర్ మాట్లాడుతూ, శాంతి చంద్ర పర్శనాలిటీ కి ఈ సినిమా సరిగ్గా సరిపోయింది అని ప్రశంసించారు. హైదరాబాద్, విశాఖ వంటి నగరాల్లో ఓపెనింగ్స్ బాగున్నాయి. వ్యాపార వేత్త పడాల శేఖర్ మాట్లాడుతూ, దర్టీ ఫెలో సినిమా చాలా బాగుంది అని పేర్కొన్నారు. బీ, సి సెంటర్స్ లో సినిమా బాగా ఆడుతుంది అన్నారు. సి ఎం ఆర్ సంస్థలు అధినేత మావూరి వెంకట రమణ మాట్లాడుతూ, దర్టీ ఫెలో సినిమా యూనిట్ కి శుభా కాంక్షలు తెలిపారు. నటిజి పూజా విశ్వేశ్వర్ మాట్లాడుతూ, ఈ సినిమాలో దుర్గ పాత్రలో నటించాను అన్నారు. మద్దిలపాలెం సెంట్రల్ ఐనాక్స్ థియేటర్ లోలో దర్టీ ఫెలో మూవీ ప్రీమియర్ షో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ షో సందర్భంగా సినిమా యూనిట్ సభ్యులు, ఈస్టర్న్ నేవల్ కమాండ్ అధికారులు, మధు, హరి మోహన్, ఫన్ జోన్ చందు, బుజ్జి, హరి మోహన్, కస్టమ్స్ ఆఫీసర్ ధర్మ రాజు, తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో మళ్ళీ వెలగపూడిదే గెలుపు

- ఫలించనున్న నిర్మాత కంచర్ల కృషి
- వైసిపికి నాలుగోసారి నిరాశే

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మక మైన తూర్పు నియోజక వర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు ముచ్చటగా మూడు సార్లు గెలవడం తెలిసిందే. ఆయన గెలుపు నల్లేరు మీద నడక చందంగా వుందంటే అతిశయోక్తి కాదు. ఆయన మరోసారి విజయం సాధించి తూర్పు నియోజక వర్గం టీడీపీ కంచుకోట అని మరోసారి నిరూపించబోతున్నారు. ముఖ్యంగా ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు వంటి కీలక నేతలు వున్న కారణంగా వెలగపూడి మరోసారి ఇక్కడ విజయ కేతనం ఎగుర వేస్తారు అన్న నమ్మకం సర్వత్రా నెలకొంది. వైసిపి తూర్పులో అక్కర మాని విజయ నిర్మల స్థానంలో విశాఖ ఎం.పీ. ఎం.వీ.వీ. సత్యనారాయణ ను నియోజక వర్గం సమన్వయ కర్త గా నియామకం చేసినపుడు వెలగపూడి కొంత కంగారు పడిన మాట వాస్తవమే. కానీ, ఇటు ఎం.వీ.వీ., అటు వైసిపి అధిష్ఠాన వర్గం వైఖరి తో విసిగిపోయిన బలమైన సామాజిక వర్గం నాయకులు వంశీ కృష్ణ శ్రీనివాస్, అక్కర మాని విజయ నిర్మల వంటి నాయకులు టీడీపీలో చేరడంతో టీడీపీ తూర్పులో మరింతగా పుంజుకుంది. అలాగే, తూర్పులో మరో బలమైన నాయకుడు కంచర్ల అచ్యుత రావు వంటి నాయకుడు ని సైతం వొదులుకోవడం వైసిపి ఓటమికి పునాది వేసుకున్నట్టు అయిందని పలువురు విమర్శిస్తున్నారు. హీరో బాలకృష్ణ ఎన్నికల ప్రచారం కోసం వచ్చినపుడు టీడీపీ నేత కంచర్ల అచ్యుత రావు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొనడం తెలిసిందే. హీరో బాలకృష్ణ కు కనీ వినీ ఎరుగని రీతిలో తనదైన శైలిలో ఆరి లోవ వద్ద గల ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద న భూతో న భావిష్యత్ అన్న రీతిలో భారీ గజ మాల తో ఘన స్వాగతం పలికారు. ఎన్నికల సమయంలో తూర్పు నియోజక వర్గంలో కంచర్ల అచ్యుత రావు ఎక్కడికి వెళ్ళినా జై కంచర్ల జై జై కంచర్ల అంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేయడం టీడీపీ మెజార్టీ బాగా పెరిగేలా చేసిందని జూన్ 4 ఫలితాలు చాటి చెబుతాయి అని ఘంటా పదంగా చెప్పవచ్చు. జూన్ 4 న వెలువడే తూర్పు నియోజక వర్గం ఫలితం కంచర్ల వంటి నేతలను వదులుకోవడం వల్ల వైసిపి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది అని పశ్చాతాపం పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని పలువురు గుర్తు చేస్తున్నారు.

ఒత్తిడిని సులభంగా జయించొచ్చు

డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: ఒత్తిడి నిర్వహణ వంటి సమస్యల్ని పరిష్కరించేందుకు భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డివిజనల్ హెడ్స్ కాన్ఫరెన్స్ పేరిట ఓ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రఖ్యాత భాషావేత్త, ఆధ్యాత్మిక మేధస్సు, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ అద్భుత ఉపన్యాసం అందజేశారు. తపాలా సూపరింటెండెంట్లు, డివిజనల్ హెడ్‌లు, అధికారులు, నిపుణులతో కూడిన విభిన్న వ్యక్తులు హాజరు కాగా ఒత్తిడి నిర్వహణ పద్ధతులపై క్షుణ్ణంగా వివరించారు. ఒత్తిడి వల్ల కలిగే చిక్కులు, కార్యాలయాల వ్యక్తులపై దాని ప్రభావం గురించి వివరించారు. ఒత్తిడిని తగ్గించడంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాల పాత్రను కూడా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్‌ను చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కె. ప్రకాష్ సత్కరించారు. కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ జనరల్ డీస్‌వీఆర్ మూర్తి, ఏపీ పోస్టల్ సర్కిల్ (పోస్టల్ సర్వీసెస్) డైరెక్టర్ పరదేశ్ మహదేవప్పతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక పఠనం

గొలుగొండ, మే 30, మేజర్‌న్యూస్: గొలుగొండ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో గురువారం బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. అదేవిధంగా స్కిప్పింగ్, కోకో గేమ్ ఆడించారు. ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విశాఖ జిల్లా అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ

సంఘం రథసారదులుగా దాడి, పెబ్బిలి

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: విశాఖ జిల్లా అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నగరంలో డాబాగార్డెన్లోని ఒక ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.. జిల్లా అధ్యక్షులు డాక్టర్ దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో జిల్లా నలుమూలల ను

ఎండ తీవ్రతకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

రేగిడి, మే 30, మేజర్‌న్యూస్: ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేతనదారులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిర్ణీత సమయానికి పనిలో కి వచ్చి నిర్ణీత సమయానికి వెళ్ళి పోవాలని ఏపిఓ ఎస్ హరినాథ్ సూచించారు.గురువారం వావిలవలస పంచాయతీ పిన్నింటి వాని చెరువు లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు.చెరువులో పని చేస్తున్న 265మంది వేతనదారుల మస్తర్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వేతనదారులతో మాట్లాడుతూ రెండు పూటలా కొలతల ప్రకారం పని చేసినట్లైతే మూడు వందల రూపాయలు వేతనం వస్తుందని చెప్పారు.మేట్లు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు రెండు పూటలా పంపించాలని తెలిపారు.ప్రతి వేతనదారులు తప్పని సరిగా మంచి నీరు తీసుకుని రావాలని చెప్పారు.మెట్టుపొలం ఉన్న సన్న చిన్న కారు రైతులకు పండ్ల తోటలు వేసుకోవడానికి అవకాశం ఉందని, తోటలు ఉన్న రైతులకు కందకాలు తవ్వుకొనుటకు చెట్టు చుట్టూ ట్రెంచ్ లు తవ్వుకొనుటకు అవకాశం ఉందని తెలిపారు.వీటితో పాటు చిన్న నీటి కుంటలు తోటలు ఉన్న రైతులు ముందుకు రావాలని కోరారు.ఈయనతో పాటు ఈసీ రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ భవాని,మేట్లు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగించరాదు

రూరల్ సీఐ జి బాలకృష్ణ

పాచిపెంట, మే 30, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అమలు ఉన్నంతవరకు 144 సెక్షన్ కొనసాగుతుందని అలాగే శాంతి భద్రతలకు భంగం కలిగించరాదని సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి బాలకృష్ణ సూచించారు. మండలంలో పాంచాలి గ్రామంలో గురువారం కార్టెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కార్తెన్ సెర్చ్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్టెన్ అండ్ సెర్చ్ లో భాగంగా స్థానిక ఎస్సై పి నారాయణ రావు ఆధ్వర్యంలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానిత వ్యక్తులపై ఆరా తీయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో అనుమానంగా సంచరిస్తున్న వ్యక్తులు గూర్చి ఆరా తీస్తూ వారి యొక్క ఆధార్ కార్డులను ఐడెంటిటీ కార్డులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సందర్భంగా ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో 144 సెక్షన్ అమలవుతుందని తెలిపారు. గ్రామాలలో గుంపులు గుంపులుగా ప్రజలు ఉండరాదని అలాగే కొట్లాటలు గొడవలు జరపకూడదని తెలిపారు. ఎక్కడైనా కొట్లాటలు, గొడవలు జరిగిన యెడల పోలీస్ శాఖ తరపు నుండి మరింత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్, పరిసర ప్రాంతాలు

రెండు కిలోమీటర్ల పరిధిలో రెడ్ జోన్

జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక

శ్రీకాకుళం, మే 30, మేజర్‌న్యూస్: జూన్ 4వ తేదిన సార్వత్రిక ఎన్నికలు ఓట్లు లెక్కింపు ప్రక్రియ జరుగనున్న నేపథ్యంలో ఎచ్చెర్ల శ్రీ శివాని ఇంజినీరింగ్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూము,చుట్టు పక్కల పరిశీర ప్రాంతాలు 2 కీలో మీటర్ల వరకు రెడ్ జోన్ గా అమలు చేస్తున్నట్లు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్.రాధిక గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తం గా నిర్వహించిన 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజ కవర్గానికి సంబంధించి జూన్ 4వ తేదిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఎచ్చెర్ల శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ నందు జరగనున్నది.సదురు నిర్దేశించిన పరిసర ప్రాంతాల నుండి చుట్టు పక్కల రెండు కిలోమీటర్ల పరిధి వరకు రెడ్ జోన్ (నో ఫ్లయింగ్ జోన్) గా ప్రకటించడం అయింది అని తెలిపారు.కావున సదరు రెడ్ జోన్ ప్రాంతంలో డ్రోన్స్ గాని, బెలూన్స్ ఎగురవేయట నిషేధించడమైనది అని ఎస్పీ పేర్కొన్నారు.పై నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక తెలిపారు.

ఆహారాన్ని వృధా చెయ్యకండి

- అన్ని ధానాల్లో గొప్పది అన్నధానం
- వైద్యురాలు పైడి. ప్రవళ్లిక

శ్రీకాకుళం, మే 30, మేజర్‌న్యూస్: ఆహారాన్ని వృధా చెయ్యకండని, అన్ని ధానాల్లో గొప్పది అన్నధానమని, ఆహారం దొరకక చావుకేకలు మనం ప్రతినిత్యం వింటూనే ఉన్నామని ప్రముఖ వైద్యురాలు పైడి. ప్రవళ్లిక గురువారం అన్నారు. శ్రీకాకుళం జిల్లా, కుశాలపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సతివాడ పొలమాంబ అమ్మ వారి గ్రామ దేవతా మహోత్సవాలు అంబారాన్నంటిన విషయం విధితమే. మహోత్సవాలలో భాగంగా పేద ప్రజలకు ఆహారాన్ని అందించాలనే ఆశయంతో నిత్యన్నధాన సేవకులు ఉర్లం. శివతేజ, సహాయంతో బుధవారం అన్ని ముఖ్య కూడాలిలో ఆహారాన్ని అందించటం ఆనందంగా ఉందన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారిని గుర్తించి కొన్ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు చేస్తున్న సేవలు ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. అలాగే వేడుకలలో భాగంగా ఆహారాన్ని వృధాచెయ్యకుండా చూసుకొనే బాధ్యత తీసుకోవాలని, మిగిలిన ఆహారాన్ని పది మంది పేద ప్రజలకు అందించటంలో ఆ ఆనందమే వేరన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్లం. శివతేజ, తవుడు, నైట్ సెల్టర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ ధర్మాదాయ

శాఖ పరిధిలోకి స్థానిక కోదండ రామాలయం

రావికమతం, మే 30, మేజర్‌న్యూస్: మండల కేంద్రం సంతబయలు వద్ద ఉన్న కోదండరామ స్వామి ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధీనంలోకి తీసుకున్నామని నర్సీపట్నం గ్రూపు ఎండోమెంట్ శాఖ ఈవో గంగారావు తెలిపారు.గురువారం ఆయన విలేఖర్లు తో మాట్లాడుతూ ఎండోమెంట్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ దేవాలయానికి ఈఓ గా బాధ్యతలు స్వీకరించనన్నారు. ఇ దేవాలయానికి సంబంధించిన ఆభరణాలు ఇదే గ్రామానికి చెందిన గొర్లె నాగేశ్వరరావు అప్పగించిన ఆభరణాలు ను బ్యాంకు లాకర్లో భద్రపరిచేనన్నారు. ఇంకనూ ఈ దేవాలయం సంబంధించిన ఆస్తులు వివరాలు సేకరించాల్సి ఉందని ఆయన తెలిపారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావం దినోత్సవం

రణస్థలం, మే 30, మేజర్‌న్యూస్: కార్మిక హక్కులు కోసం సమస్యలు పరిష్కారం కొరకు ఐక్యపోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బంటుపల్లి వద్ద గల యునైటెడ్ బ్రేవరీస్ పరిశ్రమ వద్ద ఆయన సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970 మే 30న సిఐటియు ఆవిర్భవించిందని, నేటికీ 54 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. మొదటిలో చిన్న యూనియన్ గా ఉన్నా సరే 1970వ దశకంలో రైల్వే కార్మికులను ఐక్యం చేసి 20 రోజుల సమ్మెతో కేంద్ర ప్రభుత్వాన్ని గడగడలాడించిన దశ నుండి నేడు కార్మిక సంఘాలన్నింటినీ ఐక్యం చేసి ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలకు వ్యతిరేక పోరాటంలో అగ్రభాగాన నిలుస్తున్నదని అన్నారు. సిఐటియు కార్మికుల హక్కులు కోసం, సమస్యలు పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సిఐటియు ఏర్పడినప్పటి నుండి కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై రాజీలేని పోరాటం చేసిందని గుర్తుచేశారు. పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా విశాల కార్మికవర్గ ఐక్యత కోసం సిఐటియు కృషి చేస్తోందని తెలిపారు. మతోన్మాదాన్ని ఓడించి కార్మిక ఐక్యతను కాపాడేందుకు సిఐటియు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను చేస్తూ కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలను ఐక్యపరచి పోరాడటంలో సిఐటియు తన వంతు పాత్ర నిర్వహిస్తోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్మిక ఐక్య పోరాటంలో సిఐటియు కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని కొనసాగుతున్న ఉద్యమం వలన మోడీ ప్రభుత్వం వాటిని అమలు చేయలేదని తెలిపారు. కార్మికవర్గం యావత్తు ఐక్యం కాకుండా ప్రభుత్వ విధానాలను త్రిప్పికొట్టడం సాధ్యం కాదని సిఐటియు భావిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విధానాలకు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రత్యక్ష సంబంధం ఉందని అన్నారు. యునైటెడ్ బ్రూవరీస్ కార్మికుల చార్టర్ ఆఫ్ డిమాండ్లు పరిష్కరించి వేతన ఒప్పందం చేయాలని, కార్మికులకు పూర్తిస్థాయి పనిదినాలు కల్పించాలని చెల్లించాలని డిమాండ్ చేసారు. పెట్టుబడిదారీ వ్యవస్థ బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించిందంటే కారణం కార్మికుల, ఇతర శ్రామిక ప్రజలను తీవ్ర శ్రమ దోపిడీ చేయడం ద్వారా, వారి శరీరాలను పీల్చి పిప్పిచేయడం ద్వారానే జరిగిందని అన్నారు. పాలకులకు ప్రజలు ప్రయోజనాలు కంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ ల ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. వర్గపోరాటమే సిఐటియుకు ఊపిరి అని "భారత కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడం ద్వారా దోపిడీ, పీడన లేని సమాజం సిఐటియు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ బ్రేవరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఐ.నారాయణరావు, జె.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

దోమలపై దండయాత్ర-నిరోధక రసాయనాల పిచికారి

జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్

పార్వతీపురం, మే 30, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలతో జిల్లా వ్యాప్తంగా వైద్య, మున్సిపల్, పంచాయతీ అధికారులు రానున్న వర్షాకాల ప్రభావంతో దోమల వ్యాప్తి జరిగినా ప్రజలు పడకుండా అప్రమత్తమవుతూ పారిశుద్ధ్య ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన్రావు, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పార్వతీపురం పట్టణంలో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. వరుసగా మూడు రోజులు పాటు సాగే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గురువారం జిల్లా అంతట పార్వతీపురం సాలూరు పాలకొండ మున్సిపాలిటీ తో పాటు గ్రామ పంచాయతీలలో కూడా కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సిబ్బంది చేపట్టడం కనిపించింది. ముఖ్యంగా కాల్వలో పోలికతీత కార్యక్రమాన్ని చేపడుతూ, వాడకం ఎక్కువగా జరిగే కాలువ పరిసర ప్రాంతాలు కొళాయిలు బావులు తదితర ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మీరు ఇంకుపోయి స్వచ్ఛత వచ్చేవరకు చేపట్టాల్సిన చేర్లను సమీప కుటుంబాలతో చర్చించి అవగాహన కల్పించి ఆయా ప్రాంతాలలో దోమ నిరోధక కీటక రసాయనాలను విరివిగా చెల్లించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. పార్వతిపురం పట్టణంలోని 29 30 వార్డుల్లో కమిషనర్ శ్రీనివాసరావు జిల్లా మలేరియా అధికారి జగన్మోహన్ రావుల ఆధ్వర్యంలో కాలువలలో పూడికతీత కార్యక్రమాలతో పాటు లార్వా నిరోధక రసాయనాలను పిచికారి చేసి సమీప కుటుంబాలకు పారిశుధ్యం పై అవగాహన కల్పిస్తూ రానున్న వర్షాకాలంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని వారి భాగస్వామ్యంతోనే విషద్వరాల నివారణ కొంతమేర ఉంటుందని అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లార్వా వ్యాప్తి చెందించే దోమలను అరికట్టడం ద్వారా విష జ్వరాలను తగ్గించవచ్చని పరిసరాలు పరిశుభ్రత తోనే మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రమాద స్థాయికి చేరుకోకుండా అదుపులోకి తీసుకురావచ్చని పరిస్థితులు చేయి జారిన తర్వాత నష్టపోయామన్న బాధ కంటే ముందస్తు చర్యలు అవసరమని పిత బోధ చేశారు. పారిశుధ్య కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళి , ఏ ఎం ఓ సూర్యనారాయణ పారిశుధ్య సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

త్రాగు నీటి సరఫరాపై లీకులను గుర్తించండి

- తక్షణమే త్రాగు నీటి బోర్లుకు మరమ్మతులు చేపట్టాలి
- మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, మే 30, మేజర్‌న్యూస్: పట్టణం లోని పలు ప్రతి వార్డు లో త్రాగు నీటి సరఫరా పై లీకులను గుర్తించాలని, మంచి నీటి బోర్లు కు మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి మ అధ్యక్షతన ఇన్చార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఈశ్వరరావు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు, పైప్ లైన్ ఫిట్టర్ మరియు వాల్వ్ ఆపరేటర్లతో తో తాగునీటి సరఫరా పై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ ఎమినిటీ సెక్రటరీలు ప్రతిరోజు వారి సచివాలయాల పరిధి లో త్రాగునీటి సరఫరా జరుగుతున్నప్పుడు పర్యటించి ఎక్కడైనా ఎటువంటి లీకులు ఉన్నాయో గమనించి వాటిని వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్ల వారి దృష్టికి తీసుకెళ్లి యుద్ధ ప్రాతిపదికన అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. శివారు ప్రాంతాలు మరియు త్రాగునీటి సరఫరా పైపులైన్లు లేని ప్రాంతాలలో ఉన్న బోర్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని మరియు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు వార్డుల్లో పర్యటించి వీది దీపములను పరిశీలించి త్వరితగతిన మరమ్మతులు చేయించవలసిందిగా ఆదేశించారు. పబ్లిక్ నుండి వచ్చిన గ్రీవెన్స్ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.

ఓట్ల లెక్కింపుపై కౌంటింగ్ సిబ్బందికి పూర్తి అవగాహన తప్పనిసరి

- ఓట్లలెక్కింపు ప్రతి దశలో సిబ్బంది జాగర్త వహించాలి
- రిటర్నింగ్ అధికారిణి సాయి శ్రీ

బొబ్బిలి, మే 30, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలక ఘట్టమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ కు ఇంకో నాలుగు రోజులు మాత్రమే వున్నదని ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బంది విధి విధానాల పై పూర్తి అవగాహన కలిగివుండి ఎలాంటి సమస్యలకు ఆస్కారం లేకుండా ప్రశాంత ఓట్ల లెక్కింపు ను నిర్వహించాలని బొబ్బిలి అర్ డి ఓ మరియు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారిణి ఎం. సాయి శ్రీ కోరారు. గురువారం ఆర్ డి ఓ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు లో పాల్గొంటున్న కౌంటింగ్ సూపర్ వైసర్లు, అసిస్టెంట్స్, తదితర సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు సొంత ఆలోచనలు, అభిప్రాయాలకు ఆస్కారం లేదన్నారు. సిబ్బంది 4 వ తేదీ ఉదయం 6 గంటలకే లెక్కింపు కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, చారవాణిలకు అనుమతి లేదన్నారు. కేటాయించిన సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తామని వాటిని తప్పనిసరిగా ధరించి రావాలన్నారు.బొబ్బిలి నియోజక వర్గం (అసెంబ్లీ, పార్లమెంట్) లెక్కింపు జెఎన్ టి యు విజయనగరం లో జరుగుతుందని అన్నారు. ముందుగా8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతున్నదని 8 30 కు ఈ వి యం ల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలియచేస్తూ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు జె సి రాజు,సి హెచ్.జె.ప్రవీణ్ కుమార్ డి టి చిన్నా రావులు ఓట్ల లెక్కింపులో అనుసరించాల్సిన ఎన్నికల కమిషన్ నిబంధనలు, సర్వీస్, మరియు పోస్టల్ బ్యాలెట్లు ప్రాథమిక లెక్కింపు , తుది (డీటెయిల్) లెక్కింపు చేయాల్సిన విధానం చెల్లిన, చెల్లని పోస్టల్ బ్యాలెట్స్ నిర్ణయం లోఅనుసరించాల్సిన ఎలక్షన్ కమిషన్ నిబంధనలను తెలియచేసారు. అలాగే ఈ వి ఎం ల ద్వారా ఓట్ల లెక్కింపు, వి వి పిఎటి స్లిప్స్ లెక్కింపు విధి విధానాలను, సూక్ష్మ పరిశీలకుల భాధ్యతలు ,ఓట్ల లెక్కింపు అనంతరం ఈవిఎం లకు సీల్ వేసే విధానాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా తెలియచేసారు. అలాగే ఎలక్షన్ కమిషన్ ఎప్పటి కప్పుడు తాజాగా ఇస్తున్న నిబంధనలను కూడా తెలుసుకొని పూర్తి అవగాహనతో సిబ్బంది ఉండాలని తెలియచేసారు. కార్యక్రమంలో ఎంఆర్ ఓ లు త్రినాథ రావు నాయుడు, రాజారావు, సులోచనా రాణి, రాజ్య లక్ష్మీ, మున్సిపల్ కమీషనర్ రామ లక్ష్మీ, హెచ్ డి టి రెడ్డి సాయి కృష్ణ, ఎఎస్ ఓ సురేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం

బొబ్బిలి, మే 30, మేజర్‌న్యూస్: సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని బొబ్బిలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మస్తర్ పాయింట్ వద్ద యూనియన్ అధ్యక్షులు జి. గౌరీ, కార్యదర్శి జె. రామారావు పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) 1970 మే 30న కలకత్తాలో ఆవిర్భవించింది. భారతదేశంలో వర్గ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడడంలో ఒక చరిత్రత్మకంగా సిఐటియు ఏర్పడిందని, ఆనాటి నుంచి వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలను ఎదురుకోవడంలో సిఐటియు అగ్రభాగాన ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ ప్రైవేటీకరణకు వ్యతిరేక ఉద్యమాలను నిర్వహించిందని అన్నారు. పాలకవర్గాలు కార్మిక వర్గంపై చేస్తున్న అనేక దాడులను త్రిప్పి కొట్టడానికి దేశవ్యాప్తంగా అనేక సమ్మెలు జరిపిన చరిత్ర సిఐటియు కి ఉందని పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక 4 లేబర్ చట్టాలను మార్చి కార్మికుల హక్కులను హరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు జరిపిన సందర్భంలో కార్మికులపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం ఐక్యమై పాలకవర్గాల దుర్మార్గాన్ని అడ్డుకోవాలని మరిన్ని పోరాటాలు జరిపి మన హక్కులు సాధించుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి. వాసు బి. వెంకటి బి. యుగంధర్ కార్మికులు పాల్గొన్నారు.

దోమలు నివారణకు

లార్వా రసాయన ద్రావణం పిచికారి

సాలూరు, మే 30, మేజర్‌న్యూస్: సాలూరు పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సీజనల్ వ్యాధులు ప్రజల కొండ దోమలు నివారణకు లార్వా రసాయన ద్రావణాన్ని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గురువారం ఉదయం మెయిన్ రోడ్డు జాతీయ రహదారి ప్రధాన కాలువల్లో పూడుకతీతలో నిర్వహించి అనంతరము లార్వా రసాయన ద్రావణాన్ని పిచికారి చేయించారు సానిటరీ ఇన్స్పెక్టర్ ఫకీర్ రాజు పట్టణంలో పలు వీధుల్లో రసాయన ద్రావణాన్ని పిచికారి చేయించారు డి ఎం హెచ్ ఓ డాక్టర్ శివకుమార్ ఇన్చార్జి కమిషనర్ శ్రీరామ్ మూర్తి మలేరియా యూనిట్ అధికారి రామారావు పర్యవేక్షణ డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ అన్ని వార్డుల్లో కాలువలు పూడుగతేతలు నిర్వహించి లార్వా రసాయన ద్రావణాన్ని పిసికారి చేయాలని సూచించారు.

సాయిరాం ఆలయం వద్ద అన్న సమారాధన

సాలూరు, మే 30, మేజర్‌న్యూస్: మండలంలో కర్రివలస శిరిడి సాయి ఆల్యం వద్ద పంచమ వార్షికోత్సవ సందర్భంగా గురువారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఆలయ ధర్మకర్త శ జగన్నాధ రావు మాస్టార్ మాట్లాడుతూ ఆలయం నిర్మాణం చేసి ఐదు సంవత్సరాలు జరిగిందని పంచమ వార్షికోత్సవ సందర్భముగా ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పూజా కార్యక్రమాలు పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని అనంతరము అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామని ఈ కార్యక్రమానికి పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అమ్మవలస గైరంపేట సీతంపేట బొబ్బిలి వలస గ్రామాల్లోని భక్తులు వచ్చి స్వామివారి పెద్ద ప్రసాదాలు స్వీకరించారు గ్రామములో భక్తులు ఈ అన్న సమారాధన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు ఆలయ ధర్మకర్త జగన్నాధ రావు మాస్టర్ విశ్రాంతి ఉపాధ్యాయుడు తెలిపారు.

జిల్లా సబ్ జైల్స్ అధికారిగా

కృష్ణారావు సేవలు అభినందనీయం

శ్రీకాకుళం, మే 30, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా సబ్ జైల్ అధికారిగా సేవలందిస్తూ ఈనెల 31వ తేదీతో పదవీ విరమణ చేయనున్న సబ్ జైల్స్ జిల్లా అధికారి బత్తిలి కృష్ణారావు ను శ్రీకాకుళం జిల్లా సబ్ జైల్స్ పర్యవేక్షణ అధికారులు, సిబ్బంది శ్రీకాకుళంలోని శ్రీ ఫంక్షన్ హాలులో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ సెంట్రల్ జైల్ సూపర్డెంట్ కిషోర్ కుమార్, విజయనగరం జిల్లా సబ్ జైల్స్ ఆఫీసర్ మధుబాబు, జిల్లా జైలు సూపరిండెంట్ ఎస్.కె నబికాన్, హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారావు అందించిన సేవలను జైలు శాఖ ఉద్యోగులు, అధికారులు కొనియాడారు. విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన వ్యక్తిగా, ఉద్యోగుల సంక్షేమానికి, ఖైదీల మానసిక పరివర్తనకు కృషిచేసిన అధికారి గా తన ఉద్యోగ జీవితాన్ని 1993లో సబ్ జైలర్ గా తన ప్రయాణాన్ని ప్రారం భించి అనేక పదోన్నతులు పొంది జిల్లా సబ్ జైల్స్ అధికారిగా, డీఎస్పీగా అనేక సేవలందించిన బత్తిలి కృష్ణారావు అద్వితీయమైన సేవలు అందించి, అటు అధికారులను జైలు సిబ్బంది మన్నలను పొందారని, ప్రతి ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేదితప్పనిదని అయితే తన పదవీకాలంలో అందించిన సేవలకుఇలాంటి సన్మానలే గుర్తింపునిస్తాయని, విశాఖ సెంట్రల్ జైల్ సూపర్డెంట్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నంజిల్లా సబ్ జైల్స్ అధికారిగా,శ్రీకాకుళం జిల్లా సబ్ జైల్స్ అధికారిగా కృష్ణారావు నిర్వహించిన బాధ్యతలు, విధి నిర్వహణలో అందరినీ మెప్పిస్తూ నవ్వుతూ నవ్విస్తూ చెరగని చిరునవ్వుతో తనదైన శైలిలో ఉద్యోగ జీవితాన్ని పూర్తి చేసిన సేవలు మరువలేనివని జిల్లా జైలు శాఖ సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జైలు శాఖ సిబ్బంది, జిల్లా సబ్ జైల్స్ సూపరిండెంట్లు,పాల్గొని ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు సతీమణి కాంచన,ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆన్లైన్ మూల్యాంకనంపై శిక్షణ

పార్వతీపురం, మే 30, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్ష జవాబు పత్రాల ఆన్లైన్ మూల్యాంకనంపై శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ నెల 24వ తేదీ నుండి 31వ తేదీ వరకు పరీక్షలు జరుగుతున్నాయి. జూన్ 1వ తేదీ నుండి ఆన్లైన్ మూల్యాంకనం జరుగుతుంది. మూల్యాంకనంపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణా కార్యక్రమంలో జిల్లా వృత్తి విద్యాధికారి శ్రీమతి డి మంజుల వీణ హాజరు అయ్యారు. ఆన్లైన్ మూల్యాంకనం ట్రైనింగ్ ప్రోగ్రాంలో జిల్లాలో గల ప్

గ్రామస్తులంతా ఆ బాధను పంచుకున్నారు

ప్రమాద బాధితులకు బాసటగా నిలిచారు



గుర్ల, మే 30, మేజర్‌న్యూస్: మండలంలో భూపాలపురం గ్రామస్తులంతా ఐక్యమత్యంతో యువత నడుం బిగించారు. ఐక్యమత్యంతో అందరూ కలిసి ప్రమాద బాధితురాలకు బాసటగా నిలిచారు. లక్షల్లో డబ్బులు పోగు చేసి బాధితరాలకు అందజేశారు. సుమారు నాలుగు లక్షల వరకు వివిధ గ్రామాల్లో ఉన్న యువత ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, రెల్లివలస యూత్ సభ్యులు నెల్లిమర్ల గరివిడి యూత్ సభ్యులు విజయనగరం యూత్ సభ్యులు వీరంతా ఫోన్ ద్వారా కనెక్ట్ అయ్యారు. ప్రమాదం జరిగిన బాధితులకు ఫోన్ పే ద్వారా డబ్బులు అందజేశారు. గుర్ల మండలం భూపాలపురం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది వైద్య ఖర్చులు కూడా లేని నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటలక్ష్మికి గ్రామస్తులు యూత్ బాసటగా నిలిచారు. వీరంతా కలిసి ఇప్పటివరకు నాలుగు లక్షలు అందజేశారు వీరు కాకుండా మిగతావారు సుమారు మూడు లక్షల వరకు అందజేశారు.. వెంకటేష్ ని కుటుంబం నిరుపేద కుటుంబం కానీ ఆ కుటుంబానికి పెద్ద ప్రమాద సంభవించింది. విషయం తెలుసుకున్న ప్రతి ఒక్కరూ ఆ విద్యార్థికి అండగా నిలిచారు గురువారం భూపాలపురం గ్రామానికి చెందిన యూత్ సభ్యులంతాఆసుపత్రికి వెళ్లి నగదు అందజేశారు. యూత్ తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి ఇది ఒక నిదర్శనమని ఆ గ్రామస్తులు పెద్దలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

ముమ్మరంగా దివ్యాంగు పిల్లల గుర్తింపు

వంగర, మే 30, మేజర్‌న్యూస్: వంగర మండలంలోని గ్రామాల్లో ముమ్మరంగా దివ్యాంగులు పిల్లల గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నారు.ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు సర్వే చేస్తున్నారు. రాష్ట్ర సమగ్రపథంక సంచాలకులు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా సైట్ విద్య సమన్వయకర్త సూర్యారావు పర్యవేక్షణలో పిల్లలగుర్తింపు సర్వే నిర్వహిస్తు న్నట్లు ప్రత్యేక ఉపాధ్యాయులు వై . సంగోజి, అర్. లక్ష్మన్నాయుడులు గురువారం నాడు మండలంలో బంగారువలస, కొత్తవలస గ్రామాల్లో సర్వేలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను బోధన చేస్తున్నారనీ,అందుచేతను ప్రత్యేక అవసరాలు గల చెవిటి, మూగ తదితర అంగవైకల్యం గల పిల్లలను గుర్తిస్తున్నామన్నారు. గుర్తించిన వీరికి ప్రత్యేక బోధన పద్ధతిలో వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ప్రభుత్వ ఆదేశాలతో ఇంటింటి సమగ్ర సర్వే చేస్తున్నట్లు వివరించారు.వంగర మండలం ప్రతి గ్రామాన్ని జల్లెడ పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదు కాకుండా మిగిలిపోయిన ప్రత్యేక అవసర గల పిల్లలను ప్రస్తుతం చేస్తున్న సర్వే ద్వారా వెలుగులోకి వస్తున్నారు. విద్యార్థులకు ఈ ఏడాది డిజిటల్ విద్యా బోధన ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. బంగారువలస కొప్పరవలస, కే .కొత్తవలస. గ్రామాల్లో ప్రత్యేక అవసరాల గుర్తింపు ఇంటింటే సర్వే చేపట్టడం జరిగిందని వివరించారు. అంగవైకల్యం తో బాధపడుతున్న వీరికి వైద్య నిపుణుల సూచనల మేరకు విద్యార్థులకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, భవిత కేంద్రంలో అందిస్తున్నామని చెప్పారు.

సమ సమాజ నిర్మాణమే సిఐటియు లక్ష్యం

అరకులోయ, మే 30, మేజర్‌న్యూస్: సమ సమాజ నిర్మాణమే సిఐటియు ప్రధాన లక్ష్యమని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. మండలంలోని పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గిరిజన కార్మికులు గురువారం ఘనంగా నిర్వహించారు. పద్మాపురం గార్డెన్ ముఖ ద్వారం వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించి పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కార్మిక రాజ్యాన్ని తీసుకువచ్చేందుకు తమ వంతు ప్రయత్నం జరుగుతోందన్నారు. 1970వ సంవత్సరంలో కోల్కత్తాలో సిఐటియు ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి అన్ని ప్రాంతాల్లో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కార్మికులు అన్ని విధాలుగా నష్టపోతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పోరాటాలు చేసి కార్మిక వర్గానికి న్యాయం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. అయితే ఇటీవల కాలంలో ఒకే తాటి పైకి వచ్చి సంఘటితంగా ఉన్న కార్మిక వర్గాన్ని దెబ్బతీసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ కుట్రను ప్రతి ఒక్క కార్మికుడు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్యమించేందుకు సిఐటియు కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుందని వి.ఉమామహేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, గురుమూర్తి, శ్రీరామ్, సీతారాం, గుండురావు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో పనులు ప్రారంభం

జగన్నాథుడికి నూతన రథం.. ఈవో ప్రసాద్

పార్వతిపురం రూరల్, మే 30, మేజర్‌న్యూస్: పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో ఈ ఏడాది అత్యంత భక్తిశ్రద్ధ రథయాత్ర కార్యక్రమం జరగనుందని దేవాదాయ అధికారి ప్రసాద్ తెలిపారు. కరోనా నేపథ్యంతో కీ తోడు గతంలో ఉన్న రథం శిథిలావస్థకు చేయడంతో నూతన రథం ఏర్పాటు చేసేందుకు పట్టణానికి చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు సహాయ సహకారాలు అందించడంతో ఈసారి స్వామివారికి నూతన రథం నిర్మాణం జరుగుతుందని ఇందుకు సంబంధించి గురువారం పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. నిర్మాణానికి పట్టణానికి చెందిన ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బెలగం జయప్రకాష్ నారాయణ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని అలాగే పలువురు దాతలు వ్యాపారవేత్తలు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి రథం తయారు కి చేయూతరిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. యుద్ధ ప్రాతిపదికన రథం తయారీ పనులు చేపట్టి రథయాత్రకి శోభయమానంగా తీర్చిదిద్దుతామని జగన్నాథ స్వామి భక్తులు కూడా స్వచ్ఛందంగా వారి వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఏడాదిలో ఒక్కసారి జరిగే జగన్నాథ రథయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కష్టాల్లో గీత కార్మికులు ఆదుకోవాలని కుప్ప రామలక్ష్మి విజ్ఞప్తి

అనంతపురం, మే 30, మేజన్‌న్యూస్: పుట్టెడు కష్టాల్లో ఉన్న గీత కార్మికులను ఆదుకోవాలని ఏపీ యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, జనసేన నాయకురాలు కుప్ప రామలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆమె గురువారం ఆనందపురంలో మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో యాత కులస్తులు దాదాపు 5 లక్షలకు పైగా ఉన్నారని వారంతా గీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారనిచెప్పారు జీవో నెంబర్ 21 ప్రకారం విధి నిర్వహణలో చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇస్తామని ప్రకటించినప్పటికీ విధి విధానాలు రూపొందించకపోవడంతో ఇది వర్తించడం లేదన్నారు. రియల్ ఎస్టేట్ రంగం విజృంభించడంతో వారి స్థలాల్లో ప్లాట్లు వేసే ప్రయత్నంలో తాటి చెట్లను ఇష్టనుసారం నరికివేసి గీత కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి యాత కార్పొరేషన్ కు తగినన్ని నిధులు విడుదల చేయాలన్నారు. అలాగే పంట పొలాలు, చెరువు గట్లు, బంజరు భూముల్లో తాటి చెట్లను పెంచే ప్రయత్నం చేయాలని కోరారు. చనిపోయిన వారికి తప్పనిసరిగా 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా వర్తింపజేయాలని, ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో 20 శాతం మద్యం దుకాణాలు యాత కులస్తులకు కేటాయించాలని కుప్ప రామలక్ష్మి డిమాండ్ చేశారు.

ఘనంగా సిఐటియూ 54వ ఆవిర్భావ దినోత్సవం

విజయనగరం టౌన్, మే 30, మేజర్‌న్యూస్: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భవన్ వద్ద సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎ.జగన్మోహన్ రావు ,బి.రమణ జండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970 మే 30న కలకత్తా లో సిఐటియు ఏర్పడిందన్నారు. పుట్టుకతోనే ఎమర్జెన్సీ ని ఎదిరించి నిలిచిందన్నారు. రైల్వేలో మొట్టమొదటి సమ్మె సైరన్ మోగించిన ఘనత సీఐటీయూ దే అన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ, కార్మిక రైతాంగ సమస్యలపై బిజెపి అనుబంధ సంఘమైన బిఎంఎస్ ను సైతం కలుపుకొని దేశవ్యాప్తంగా 19 సార్వత్రిక సమ్మెలు నిర్వహించడంలో సిఐటియు ముఖ్య పాత్ర పోషించినదన్నారు. నూతన ఆర్థిక విధానాల పై పోరాడుతూనే దేశ ఐక్యత, సమగ్రతకు , ప్రజాస్వామ్యానికి విఘాతం కల్పించే మతతత్వ, విచ్ఛిన్నకర శక్తుల ప్రమాదం పట్ల కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేయడంలో భాగంగా అమరులైన వీరుల కు జోహార్లు అర్పిస్తూ, ఆ లక్ష్యం కోసం పనిచేస్తున్న సీఐటీయూ అనుబంధ సంఘాల సభ్యులకు 54 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జెండా ఆవిష్కరణలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.వి రమణ, బి సుధారాణి, జిల్లా కార్యదర్శులు యూ.ఎస్ రవికుమార్, వి.రాములు, జిల్లా కమిటీ సభ్యులు చంద్రయ్య , త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

ఎం ఈ ఓ దుర్గారావు

వంగర, మే 30, మేజర్‌న్యూస్: మండలంలో మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు భోజనం రుచిక రంగా ఉండేటట్లు చూడాలని మండల విద్యాశాఖాధికారి 2 వై.దుర్గారావు వంట నిర్వాహకులకు అదేశాలు జారీ చేశారు.గురువారం నాడు మండలంలో గల 47 పాఠశాలలకు సంబంధించన మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు స్థానిక ఎం ఆర్ సి లో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎంఈఓ తగు సూచనలుచేశారు. మధ్యాహ్న బోజన పథకం (గోరుముద్ద) నిర్వాహకులకు (కుక్, హెల్పర్) గోరుముద్ద మెనూ తయారీ నిమిత్తం శిక్షణ కార్యమాన్ని నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎంఏఓ-2.వై దుర్గారావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిలకు నాణ్య మైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పనిచేస్తున్న కుక్, హెల్పర్స్ అంతా కూడా సుచి, శుభ్రత పాటించాలన్నారు. వంటశాల పరిసర ప్రాంతాలు పరి శుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. గుడ్డు 50 గ్రాములు ఉండాలని, శనివారం తప్పా మిగతా ఐదు రోజులు గుడ్డును అందించాలన్నారు. రాగి మాల్ట్" మంగళవారం, గురువారం శనివారం అందించాలన్నారు, "చిక్కీలు" సోమవారం, బుధవారం, శుక్రవారం విద్యార్థులకు ఇవ్వాలన్నారు. పులిహోర ప్రతి మంగళవారం అందించాలన్నారు. మెనూ ప్రకారం అందరూ కూడా చక్కగా విద్యార్థులకు పౌష్టికారాన్ని అందించాలని వారం రోజులు యొక్క మెనూ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో డి కిరణ్ కంప్యూటర్ ఆపరేటర్ డి. తవిటి నాయుడు, సీ ఆర్ ఎం టి లు ఎం. గణపతి,వాసు, శ్రీను, సాంబ శివరావు ప్రేమకుమార్, అనురాధ, తది తరులుహాజరయ్యారు.

ఆర్టీసీ కార్మిక సంఘ నాయకుల అక్రమ సస్పెన్షన్లు తక్షణమే ఎత్తివేయాలి

విజయనగరం టౌన్, మే 30, మేజర్‌న్యూస్: మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ పేరుతో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందర్రావు, బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిర్రా శాంసన్, ఎన్ఎంయు తణుకు డిపో కార్యదర్శి సుబ్బారావు లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 మంది ని ఆర్టీసీ యాజమాన్యం అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ విజయనగరం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం ఎన్ పి ఆర్ భవన్, ప్రజా సంఘాల కార్యాలయం నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశ అధ్యక్షులు , జిల్లా కన్వీనర్ ఏ. జగన్మోహన్రావు ఆర్టీసీ కార్మిక నాయకుల పై అక్రమ సస్పెన్షన్లు తక్షణమే ఎత్తు వేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టగా రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నగర కార్యదర్శి బి .రమణ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి వి. రాములు, డిపో కార్యదర్శి చంద్రయ్య, నాయకులు జి. ప్రసాదరావు ,టీవీ కేఎస్ నారాయణ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుధారాణి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కే.త్రినాద్‌లు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై ఇంటర్నల్‌గా సమావేశం జరుపుకుంటే అది కోడ్ ఆఫ్ కాంటాక్ట్ కిందకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఎలాంటి విచారణ లేకుండా సస్పెన్షన్లు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో డిపో అధ్యక్షులు సిహెచ్ వి రావు, మహిళా కన్వీనర్ బి. లక్ష్మి, వివిధ సంఘాల నాయకులు నవీన్ కుమార్ హరీష్ ,సుమంత్ కుమార్, రఫీ, డిఎస్ రావు, కేఆర్ కుమార్, సిహెచ్ రాజేశ్వరి సావిత్రి రాములమ్మ ఎస్ బి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కథలు జ్ఞాపక శక్తిని పెంచుతాయి

పాలకొండ, మే 30, మేజర్‌న్యూస్: స్థానిక శాఖా గ్రంథాలయం లో వేసవి శిబిరం 16 వ రోజు లో భాగంగా తెలుగు ఉపాధ్యాయుడు కె. జనార్దనరావు విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడానికి వారి జీవితంలో నీతిని పెంచి వారి జీవన రీతి పెంపొందించితే వారి ఖ్యాతి పెరుగుతుందని అందుకే కథలు అంటే ప్రీతి వుండాలని విద్యార్థులచే కథలు చెప్పించారు. కథలు వలన జ్ఞాపకశక్తి, వినికిడి శక్తి ,తెలివి, సామర్థ్యం, భాషా జ్ఞానం , విచక్షణా జ్ఞానం, వివేకం, ఏకాగ్రత పెరుగుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా మంది పాల్గొన్నారు. ఇంఛార్జి గ్రంథాల య అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయ కుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

కౌంటింగ్ అసిస్టెంట్లుకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం

నెల్లిమర్ల, మే 30, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయము లో నెల్లిమర్ల నియోజవర్గానికి సంబంధించిన కౌంటింగ్ సూపర్వైజర్లు కు కౌంటింగ్ అసిస్టెంట్లు కు జూన్ 4 వ తేదీ న జరగబోయే కౌంటింగ్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి హాజరై శిక్షణా కార్యక్రమంలో ఉద్యోగులకు కౌంటింగ్ ప్రక్రియ ఏ విధంగా నిర్వహిం చాలనే పలు విషయాలను జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం నూకరాజు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డి ధర్మరాజు , జె రామారావు , ప్రవల్లికప్రియ హాజరయ్యారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

శృంగవరపుకోట, మే 30, మేజర్‌న్యూస్: సిఐటియు కార్మిక యూనియన్ 54వ ఆవిర్భావ దినోత్సవం గురువారం మండలంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వెంకటరమణపేట క్వారీలు వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ సిహెచ్ ముత్యాలు మాట్లాడుతూ. ఐక్యత - పోరాటం నినాదం తో 1970 , మే 30 న ఏర్పడిన సిఐటియు దేశం లో అతిపెద్ద కార్మిక సంఘం గా , కార్మిక హక్కుల పరిరక్షణ కై ఉద్యమించే వేగుచుక్క సిఐటియు అని పేర్కొనారు. దేశం లో ఏ మూల కార్మికులకు సమస్య ఉన్న ప్రతి కార్మికుడు గుర్తించే సంఘంగా సిఐటియు కార్మికుల హృదయానికి హత్తుకునేలా పోరాడుతుందని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కనీస వేతనం అమలు, సమాన పనికి సమాన వేతనం, కార్మికుడీక శ్రమ కు తగ్గ ఫలితం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికుల క్వారీ కార్మికులు హక్కుల కోసం ఆటో, హాకర్స్, బిల్డింగ్, ముఠా, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న సంఘం సిఐటియు విద్యుత్ ప్రైవేటీకరణ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నిరాటంకంగా పోరాడుతున్న సంఘం సిఐటియు అని వివరించారు. ఈ కార్యక్రమంలో క్వారీ యూనియన్ నాయకులు వై భాస్కర్, డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ విభేదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

రామభద్రపురం, మే 30, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ఎవరు రాజకీయ విభేదాలు కు పాల్పడరాదని రూరల్ సిఐ ఎస్. తిరుమల్ రావు అన్నారు మండలంలోని నాయుడు వలస గ్రామంలో గురువారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు నాలుగవ తారీకు వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఎటువంటి రాజకీయ విభేదాలు పాల్పడరాదని కోరారు 144 సెక్షన్ కూడా ఉన్నందున గ్రామాల్లో ఎక్కువ మంది గుమ్మ గుడి ఉండరాదని సూచించారు ఎటువంటి రాజకీయాలు మాట్లాడవద్దని దీని వలన ఘర్షణలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు కావున ప్రతి ఒక్కరూ సమయమును పాటించి ఐక్యమత్యంలో ఉండాలని సూచించారు అలాగే పోటీదారులపై పందేలు కూడా కాయడం చట్టరీత్యా నేరమని తెలిపారు అటువంటి వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఆయన వెంట ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ పోలీసులు సిబ్బంది ఉన్నారు.

పని గంటలకు పెంచి అధికం వేతనం పొందాలి

రామభద్రపురం, మే 30, మేజర్‌న్యూస్: జాతీయ ఉపాధి హామీ పథకంలో వేతనదారులు 10 గంటలకు పెంచి అధికం వేతనం పొందాలని ఎంపీడీవో ఈశ్వరమ్మ సూచించారు మండల పరిధిలోని గొల్లపేట గ్రామంలో గురువారం ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె వేతనదారులతో మాట్లాడారు ఉదయం మధ్యాహ్నం రెండు పూటలా పనిచేయడం ద్వారా గిట్టుబాటు వేతనం వస్తుందని ఆ దిశగా వేతనదారులు ఎక్కువ పనులు చేయాలని కోరారు అలాగే పని ప్రదేశం వద్ద మంచినీటి సౌకర్యం టెంట్లు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేయాలని సిబ్బంది ఆదేశించారు అలాగే చెరువు పనులు ఎక్కువ లోతు ఉండే విధంగా తవ్వకాలు చేయాలన్నారు అనంతరం మస్తరులను పరిశీలించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో త్రి నా ధ నాయుడు టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రంగాపురంలో కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

లక్కవరపుకోట, మే 30, మేజర్‌న్యూస్: మండలం లోని రంగాపురం గ్రామం లో గురువారం ఎస్ కోట రురల్ సి ఐ ఎచ్ ఉపేంద్ర అద్వర్యం లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4 న తెలియనున్న కారణంగా ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా బయట వ్యక్తులు ఎవరైనా వచ్చి వున్నారా మారణాయుధాలు వంటివి గ్రామాల్లో ఎక్కడైనా దాచారా మందుగుండు వంటివి ఉన్నాయా అలాగే ఈ తనిఖీలో భాగంగా వాహనాలను తనిఖీ చేయడం జరిగింది అని దీనిద్వారా దొంగ వాహనాలను ఎవరైనా కలిగి ఉంటే వాటిని గుర్తించడం జరుగుతుంది అని అన్నారు ఈ గ్రామం లో చేసిన తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు ఈ తణికెలలో ఎల్ కోట ఎస్ ఐ వల్లంపూడి ఎస్ ఐ వల్లంపూడి ఎస్ ఐ లతో పాటు సర్కిల్ లోని 35 మంది సిబ్బంది పాల్గొన్నట్లు సి సి తెలిపారు ఫలితాలు వచ్చి అంతా ప్రశాంతంగా ఉండేంత వరకు పోలీసుల నిఘా గ్రామాల పై అంతటా ఉంచడం జరుగుతుంది అని ఫలితాల రోజు 144 సెక్షన్ అమలు లో వున్నందున ఎటువంటి ర్యాలీలు సంబరాలు చేయకూడదని తెలిపారు.

మెలియాపుట్టిలో 1100 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం



మెలియాపుట్టి, మే 30, మేజర్‌న్యూస్: మెలియాపుట్టి మండలంలోని మామిడి గుడ్డి గ్రామంలో గురువారం చేసిన ఎక్సైజ్ దాడుల్లో 1100 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ . జి..రాజశేఖర్ నాయుడు తెలిపారు. అక్రమంగా సారా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు 20 లీటర్ల నాటు సారాను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. ఆయనతోపాటు .ఎస్. ఈ. బి. ఎస్సై. కే. గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

పూసపాటిరేగ, మే 30, మేజర్‌న్యూస్: మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయంకు సంబంధించిన కళ్యాణ మండపం నిర్మాణ పనుల్లో జాప్యం వెంటాడుతూనే ఉంది. సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద దేవాదాయ శాఖ అనుమతితో మండలంలోని కందువలసకు చెందిన ఎస్ఎంఎస్ (శ్రీ మల్లికార్జున స్వామి) పరిశ్ర మ ఆర్థిక సహకారంతో కోటిన్నర వ్యయంతో గత ఐదు నెలల కిందట పనులకు శ్రీకారం చుట్టా రు. అన్ని వసతులతో కూడిన ఈ కళ్యాణ మండపం పూర్తయితే భక్తులకు, వివిధ శుభకార్యాలు నిర్వహించే పరిసర ప్రాంతాల వారికి ఉపయోగపడుతుందన్న భావన పలువురిలో వ్యక్తం అవుతుంది. నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం కావడంతో భావన నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. తాజాగా జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పనుల్లో పురోగతి లేకుంటే రానున్నది వర్షాకాలం కావడంతో పనుల్లో మరింత ఆటంకానికి ఎదురయ్య పరిస్థితి ఏర్పడుతుందని పలువురు భావిస్తున్నారు. దేవాదాయ అధికారులు ఇప్పటికైనా స్పందించి పనుల పురోగతి లో వేగం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

కళ్యాణ మండపం నిర్మాణం ఎప్పుడో..

స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు కథలు బోధనలు

తెర్లాం, మే 30, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్య క్రమంలో స్వాతంత్ర్య సమర యోధులు ఉద్యమ కారుల కథలు బోధనలపైన ఉపాధ్యాయులు కె. విస్సు పిల్లలకు తెలియ జేశారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో జరిగిన విజ్ఞాన శిబిరంలో ఆయనపాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ జవహర్ లాల్ నెహ్రూ పొట్టి శ్రీరాములు అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సర్దార్ వల్లభాయి పటేల్ వంటి వీర నాయకుల కథలు నీతివంతమైన కథలు పుస్తకాల ద్వారా పిల్లలకు నీతి బోధనలు అందించారు. అనంతరం పిల్లల చేత హాస్య నాటికలు ప్రదర్శింప జేశారు. గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

76 సం వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన ప్రదీప్ యువసేన హెల్పింగ్ హాండ్ సభ్యులు

పాతపట్నం, మే 30, మేజర్‌న్యూస్: పాతపట్నం గ్రామంలో రెండు రోజులుగా 76 ఏళ్ల వృద్ధుడు మతిస్థిమితం లేక సంచరిస్తూ తన పేరు కూడా చెప్పలే

కొనసాగుతున్న గ్రంథలయ విజ్ఞాన వేసవి శిభరాలు

అచ్చుతాపురం, మే 30, మేజర్‌న్యూస్: పౌర గ్రంథాలయ శాఖ, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యార్థులకు మే 15 నుండి జూన్ 7 వరకు వేసవిజ్ఞాన శిబిరం ఏర్పాట్లు భాగంగా గురువారం శాఖా గ్రంథాలయం అచ్చుతాపురంలో పిల్లలకు ఆంగ్ల రైమ్స్ అభినయ గేయాలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిమ్మరాజుపేట ప్రధానోపాధ్యాయులు మారిశెట్టి వెంకట అప్పారావు తమ పాఠశాల విద్యార్థినులు అపర్ణ మరియు భభిత లచే అభినయ గేయాలు నేర్పించడం జరిగింది. సందర్భంగా ఎమ్ వెంకట అప్పారావు మాట్లాడుతూ భాషలు నేర్చుకోవడంలో అభినయ గేయాల పాత్ర ప్రముఖమైనదని, పిల్లల్లో బాష పట్ల ఆసక్తి పెరిగి సులభంగా నేర్చుకోవడానికి వీలవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు పిల్లలకు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్యుత స్కూల్ టీచర్ మాధవి పాల్గొన్నారు.

అచ్చుతాపురంలో సీఐటీయూ
54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ

అచ్చుతాపురం, మే 30, మేజర్‌న్యూస్: సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అచ్చుతాపురంలో పతాకావిష్కరణ చేయడం జరిగింది. అచ్చుతాపురం మండల కార్యదర్శి కే. సోమునాయుడు సిఐటియు జెండా ఎగురవేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సిఐటియు 1970 మే 30న కలకత్తా నగరంలో ఆవిర్భవించిందని భారతదేశంలో వర్గ రాజకీయ సిద్ధాంతాన్ని కాపాడడంలో సిఐటియూ ఏర్పడిందని నాటి నుంచి నేటి వరకు వర్గ పోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నదని మనదేశంలో సరళీకరణ ,ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకు నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్నది ఎన్ సి జెడ్ ,ఫార్మా ,బ్రాండిక్స్ వంటి పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది స్కీం వర్కర్లు,

పంచాయతీ, ఆటో ,ముఠా, బిల్డింగ్ వంటి అన్ని రంగాల కార్మికుల సమస్యలపై పోరాడుతున్నది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మికుల హక్కులకు రక్షణ కల్పించాలని పాత చట్టాలు కొనసాగించాలని 15 ఏళ్లుగా కనీస వేతనాలు సవరణ చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కార్మికులకు విడియే పాయింట్లు విడుదల చేసి వేతనాలు పెంచాలని, అచ్చుతాపురం కేంద్రంగా ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు .ఈ కార్యక్రమంలో మనమ్మ, శ్రీరాములు ,పంచాయతీ, కార్మికులు ఎస్సీజెడ్ ,ఆటో, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

మద్దిగరువు సంతలో
మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

జి మాడుగుల, మే 30, మేజర్‌న్యూస్: మండలంలోని మారుమూల.ప్రాంతమైన మద్ది గరువు వారపు సంతలో మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనులు ర్యాలీ చేశారు. గతంలో మావోయిస్టుల చేత తమ కుటుంబ సభ్యులు కోల్పోయిన బాధిత కుటుంబాలు అనేక మంది ఈ ర్యాలీ లో పాల్గొన్నారు. మద్దిగరువు వారపు సంతలో గురువారం మావోయిస్టులకు వ్యతిరేకంగా కిల్లంకోట, బోయితిలి, ఇంజరి, గిన్నెల కోట, జామిగూడ, కుంతర్ల పంచాయతీ ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో అధిక సంఖ్యలో మావోయిస్టుల బాధితులు పాల్గొన్నారు. మావోయిస్టులారా మా అల్లూరి జిల్లాకు రావద్దు అని నినాదాలు చేసినారు. ఇంతకుముందు మావోయిస్టులు సంచరిస్తున్న సమయంలో లేని అభివృద్ధిని మరియు ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులను చూపిస్తూ ఈ ర్యాలీని నిర్వహించినారు. గత సంవత్సరం నుంచి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో జరుగుతున్న సెల్ టవర్ నిర్మాణాలు, రోడ్ నిర్మాణాలు గురించి చెబుతూ, ప్రభుత్వం నుంచి ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా జరగాలని కోరారు. మావోయిస్టు లు సంచరిస్తున్న సమయంలో సంతకు వెళ్లేందుకు కూడా భయపడే వాళ్ళమని చెప్పి ఇప్పుడు ఎటువంటి భయం లేకుండా పాడేరు విశాఖపట్నం వరకు తమ పనుల నిమిత్తం వెళ్లి క్షేమంగా తిరిగి వస్తున్నామని వారు అన్నారు. ఇంత కాలం మేము ఏమి కోల్పోయామని ఇప్పుడు తెలుస్తుందని, కావున మావోయిస్టు లేకపోతేనే అభివృద్ధి జరుగుతుంది అని తెలుసుకుని ఈ ర్యాలీ నిర్వహించినట్టు బాధిత కుటుంబాలు తెలియజేశారు. ఈ ర్యాలీలో మావోయిస్టుల చేతిలో బలి అయిన వ్యక్తుల బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో పారిశుధ్యం డ్రైవ్
పరిశీలించిన పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్

గరుగుబిల్లి, మే 30, మేజర్‌న్యూస్: మూడు రోజులు ప్రతి గ్రామంలో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గరుగుబిల్లి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ గురువారం మండల పరిధిలోని సాంబన్నవలసలో జరుగుతున్న పారిశుధ్య డ్రైవ్ ను పరిశీలించారు. ఈసందర్భంగా వైద్యాధికారి సంతోష్ కుమార్ గ్రామంలోని ఆయా వీధుల్లో మంచినీటి బోరు బావులు తదితర ప్రాంతాలను పరిశీలించారు. అదేవిధంగా ఆశవర్కర్లు ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరాలను గుర్తించి కిట్లతో పరీక్షలు నిర్వహించాలని, హెల్త్ అసిస్టెంట్స్ స్టైడ్స్ తీసి ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్నిగ్రామాల్లో ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సుమతి, ఎం.ఎల్.హెచ్.పి శిరీష, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, శంకర్రావు, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

ప్రతిమహిళ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి
ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, అరుణలు

గరుగుబిల్లి, మే 30, మేజర్‌న్యూస్: ప్రతి మహిళ తన ఆరోగ్య సంరక్షణ కోసం అవగాహన పెంచుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి, రావివలస సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి అరుణలు అన్నారు. మండల కేంద్రంలో రుతు పరిశుభ్రతపై గురువారం ఐసిడిఎస్ అధికారులు, వైద్యశాఖ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మి, అరుణలు మాట్లాడుతూ మహిళలకు సాదారణంగా రుతు చక్రం అనేది ప్రతీ స్త్రీలో సాదారణ ప్రక్రియఅని పేర్కొన్నారు. ప్రతీ స్త్రీకి సాదారణంగా నెలసరి 5 రోజులు అవుతుంద న్నారు . అందువలన ప్రతీ సంవత్సరం ఈరుతు పరిశుభ్రత దినోత్సవమును నిర్వహించడం జరుగుతుందని

పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది రమణమ్మ, తోపాటు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులో పాల్గొన్న
వివిధ పాఠశాలల విద్యార్థులు

పాయకరావుపేట, మే 30, మేజర్‌న్యూస్: పాయకరావుపేట శాఖ గ్రంథాలయం లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో గురువారం వివిధ పాఠశాలలకు చెందిన 24 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి వామాల లక్ష్మణరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్,భగవద్గీత శ్లోకాలు,నీతి పద్యాలు, గుణింతాలు,సుందరకాండ, వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంపును విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తల్లిదండ్రులు తమ పిల్లలను సమ్మర్ క్యాంపులో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని వామాల లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు.

భూమికి సారవంతం వల్ల అదిక దిగుబడులకు అనుకూలం
జిల్లా డిపిఎం పి షణ్ముఖరాజు

గరుగుబిల్లి, మే 30, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో కొమరాడ, గరుగుబిల్లి ,జి ఎంవలస ,మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, రైతులతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో చేపట్టవలసిన పనులు, విధి- విధానాలు గురించి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయం డీపీఎం పి షణ్ముఖరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా భూమిని సారవంతం చేసుకోవడానికి 20 నుంచి 30 రకాల నవధాన్యాలు వేసుకోవడం వలన భూమి సారవంతం చెందడంతో పాటు ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల పోసకాలు సమృద్ధిగా లభిస్తాయని అందుకు ప్రతి కార్యకర్త, రైతులకు అందు బాటులో ఉండి తగు సూచ నలు ,సలహాలు అందివ్వాలని, ప్రతి రైతు తమకున్న విస్తీర్ణంలో పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించాలని, ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా చేస్తున్న రైతుల యొక్క విస్తీర్ణం ఒక బ్లాక్ గా గుర్తించాలని ఇలా పండించిన పంటలను మార్కెట్ చేయడానికి పి జి ఎస్ సర్టిఫికెట్ చేయడం జరుగుతుందన్నారు. ఇలా చేయడం వల్ల రైతులకు అదనపు ధరతో పాటు ఆదాయం ఆశించే మార్గం సులభతరం అవుతుందని మరియు ప్రతి కార్యకర్త తమకు సంబంధించిన గ్రామంలోని పదిమంది రైతులతో పలు పంటలు మరియు ఏ గ్రేడు, గ్రేడ్ మోడల్ (ఆరోగ్యం, ఆహారం , ఆదాయం)చేసే విధంగా కృషి చేయవలసిన ఆవశ్యకత ఉందని, అప్పుడే ఆరోగ్య ఆహార భద్రత సాధించడం జరుగుతుం దని, రైతులకు పెట్టుబడులు తగ్గించి, దిగుబడులు పెంచే విధంగా ఆదాయ అన్వేషణ మార్గాలు చూపవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, సహజ సిద్ధంగా లభించే ప్రకృతి వనరులను ఉపయోగించు కోవాలన్నారు. జిల్లాలోని 15 మండలాల్లో ఈవిధమైన ప్రణాళికలు తయారు చేస్తూ ఖరీఫ్ సీజన్లో ప్రతి రైతు నవధాన్యాలు వేసేటట్లు మరియు దిగుబడులు పెంచే దిశగా అడుగులు ముందుకు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఏ జి. అన్నపూర్ణ, శ్రీనివాసరావు , దేవిప్రసాద్ , తిరుపతిరావు, మండల ఇన్చార్జి వి పోలినాయుడు, బి. ధనుంజయరావు, ఎన్. ప్రసాద్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాండవిస్తున్న అపరిశుభ్రత
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- దృష్టి సారించని అధికార యంత్రాంగం

పార్వతిపురం రూరల్, మే 30, మేజర్‌న్యూస్: పంచాయతీల్లో అపరిశుభ్రత తాండవిస్తుంది. వీధుల్లోని వ్యర్థ పదార్థాలు ఎక్కడికక్కడ నిల్వ ఉన్నాయి. కాలువల్లో పూడికలు తీసే నాధుడు లేక కాలువలన్నీ కూడికలతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. మరికొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో మురికి నీరు మూలంగా ప్రజలు రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదు పంచాయతీల్లో అపరిశుభ్రత తాండవిస్తున్న పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమలు చేరి అనేక రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కాలువల్లో పరిస్థితి మరి దారుణంగా ఉంది పూర్తిగా కూడికలతో వేద పదార్థాలతో కాలువలు నిండిపోవడంతో మురికి నీరు ప్రవహించక ఎక్కడికక్కడ నిలవండి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రధానంగా మండలంలోని పెదగొండపల్లి ప్రధాన రహదారి పక్కనున్న చేతిబోరు వద్ద మురికి నీరు నిల్వ ఉంది,,, అలాగే సమీపంలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ పాదచారులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. ఎం అన్నారం గ్రామంలో అయితే ఉన్న ఒక్క మంచినీటి భావి వద్ద మురికి నీరు నిల్వ ఉండిపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో మూడురోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిల అధికారులకు మాత్రం అది చీమకుట్టినట్లు కూడా లేదనే చెప్పాలి. ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. మండల విషయానికి వస్తే ఇక్కడ అధికారులకు ఉన్నతాధికారుల మాటలు చెవిటోడు ముందు శంఖం ఊదడం అనే చెప్పాలి. సమావేశాల్లో హాజరై తలలు ఊపడం తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం అవి ఆచరణలో ఉంచరు. వాస్తవానికి మండల పరిధిలో 30 పంచాయతీలు ఉండగా దీంట్లో అనేక పంచాయతీల్లో అపరిశుభ్రత తాండవిస్తుంది. అనేక రోజుల నుంచి పారిశుధ్య పనులు చేపట్టలేదని అలాగే కాలువల్లో పూడికలు శుభ్రం చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు గానీ పిఓపిఆర్డి గాని దృష్టి సారించడం లేదని దీంతోనే అపరిశుభ్రత మూలంగా రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేసి గ్రామస్థాయిలో పారిశుధ్య పనులు చేపట్టాలని ఆయా సర్పంచ్లు కోరుతున్నారు. ఈ విషయమై పిఓపిఆర్డికు వివరణ కోరగా క్షేత్రస్థాయిలో కార్యదర్శులను సూచనలు ఇచ్చామని గ్రామాల్లో పారిశుధ్య పనులు జరిగేలా చూస్తామని తెలిపారు.

తిమ్మరాజుపేటలో విరిసిన బ్రహ్మ కమలాలు

అచ్చుతాపురం, మే 30, మేజర్‌న్యూస్: హిమాలయాల్లో మాత్రమే కనిపించే అరుదైన పుష్పాలైన బ్రహ్మ కమలాలు తిమ్మరాజుపేటలో ప్రత్యక్షమయ్యేయీ, గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి కోరుబిల్లి గోవిందరావు ఇంటి వద్ద ఇవి విరబూసై యీ, బెంగళూరు నుంచి తీసుకొచ్చిన బ్రహ్మ కమలం చెట్లు గురువారం తెల్లవారుజామున వికసించి సువాసనను వెదజల్లేయు, వీటికి మహిళలు భక్తి పారవశంతో పూజలు చేశారు.

తాటి ముంజలు.. శరీరానికి చలువ

పలాస/మందస, మే 30, మేజర్‌న్యూస్: తాటి ముంజలు తాటిచెట్ల కాయల నుండి లభిస్తాయి. ఇవి వేసవి దొరికే ముఖ్యమైన పండ్లలో ఒకటి. ఇవి చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి. తియ్యగా, నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపలి భాగంలో నీరు ఉంటుంది. ఈ పండు శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని 'ఐస్ యాపిల్' అని కూడా అంటారు. వీటిని కన్నడలో 'తాటి నుంగు' అని.. తమిళంలో 'నుంగు' అని అంటారు. శరీరాన్ని చల్లబరిచే తాటి ముంజలు ఆరోగ్యానికీ ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి.

ఘనంగా ప్రారంభమైన సాయినామ సప్తాహ కార్యక్రమం
- షిరిడి సాయిబాబాఆలయంలో వారం రోజులుపూజా కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



గరుగుబిల్లి, మే 30, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం 22 వ వార్షికోత్సవము,మరియు 18వ అఖండ సాయి నామ సప్తాహం సందర్భంగా పూజా కార్య క్రమాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈమేరకు గురువారం ఉదయం కాకడ హారతి, సుప్రభాతసేవ, పాలాభిషేకము, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా శ్రీ సాయిఅష్టోత్తర శతనామావళి పూజ, మధ్యాహ్నం హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మూడు,నాలుగు ఐదవ,తేదీలలో వార్షికోత్సవ పూజలు నిర్వహించనున్నా మని కమిటీ సభ్యులు తెలిపారు. మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకు భిక్షయాత్ర కార్యక్రమము ఉంటుందన్నారు. 6వతేదీ ఉదయం శ్రీస్వామివారి మూలవిరాట్ కు క్షీరాభిషేకం, విశేషపూజలు, పూర్ణాహుతి, కంకణవిసర్జన, తదితరపూజా కార్యక్రమాలు జరుగుతాయ న్నారు. అఖండసాయి నామ సప్తాహము సందర్భముగా విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక భజన బృందాలతో ఓంసాయి శ్రీసాయి జయజయ సాయి నామమును ఈవారం రోజులు భజన చేయనున్నా రు. గురువారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వార్షికోత్సవ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించా లని కోరారు.

ఖరీఫ్ సీజన్‌కు వరి విత్తనాలు సిద్ధం

దేవరాపల్లి, మే 30, మేజర్‌న్యూస్: 2024 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మండలానికి 1350 క్వింటాలు విత్తనాలు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారిణి ఎల్.వై కాంతమ్మ తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో ఉంచిన విత్తనాలను గురువారం ఆమె పరిశీలించారు. మండలంలో 20 రైతు భరోసా కేంద్రాలు ఉండగా, ఇప్పటికే 16 కేంద్రాల్లో 1050 క్వింటాలు రైతు భరోసా కేంద్రాలలో ఉన్నాయన్నారు. సోనామసూరీ - 42 క్వింటాలు, సాంభామసూరి - 160 క్వింటాలు, ఆమర - 113 క్వింటాలు, శ్రీదృతి - 383 క్వింటాలు, మారు టరు సాంభా - 119 క్వింటాలు, స్వర్ణ - 89 క్వింటాలు, శ్రీకాకుళంసన్నాలు - 360 క్వింటాలు, కొత్త రకాలు - 75 క్వింటాలు, ఆర్ ఎన్ ఆర్ - 4 క్వింటాలు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. వచ్చిన విత్తనాల బస్తాలలో 100 గింజలు తీసి అన్ని రైతు భరోసా కేంద్రాలలో మొలక శాతం కట్టడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి కాంతమ్మ తెలిపారు.

నామ మాత్రంగాముగిసిన మండల సమావేశం

వంగర, మే 30, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యామండల సమావేశం నకుహాజరుకావలసిన అధికారులు హాజరు కాక పోవటం,ఎన్నికల కోడ్ ఉన్నందున మండల సర్వ సబ్య సమావేశం నామమాత్రంగా నిర్వహించారు. గురువారం నాడు ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో వెంటనే వాయిదా పడింది. ఈసమావేశంలో ఎంపీపీ సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ, ఎన్నికల నిబందనలకనుగుణంగా ఎటువంటి అంశాలు ఈ సమావేశంలో చర్చించ కూడదని,వచ్చే మండల సర్వస భ్యసమావేశంలో పూర్తిగా చర్చించు కోవచ్చునని సభ్యులకు వివరించారు. సమావేశానికి రావలసిన అధికారులకు ఎన్నికల కౌంటింగ్ కోసం శిక్షణా క్లాసులు జరుగు తున్నాయని,వారు సమావేశంలో పాల్గొని సమావేశం పూర్తయ్యే వరకూ ఉండటా వీలుపడదని ఆయన సభ్యులకు తెలిపారు. అంతేకాకుండా గత సమావేశం తదుపరి మూడు నెలల లోపు సమావేశం ఏర్పాటు చేయ టం తప్పని సరి అయినందున ఈ రోజు సమావేశం ను నామ మాత్రంగా జరుపుకోవలసిజి వచ్చిందన్నారు. రానున్న మండల సమా వేశంలో సమస్య లు మీద చర్చించుకొందామని తెలియ జేస్తూ సమావే శాన్ని ఆయన ముగించారు. ఈ సమావేశం నకు ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ ప్రతి నిధి కరణం సుదర్శన రావు, మండల వైస్ ప్రెసిడెంట్ కిమిడి ఉమామహేశ్వరరావు,ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ త్రినాధరావు, డిప్యూటీ తహసీల్దార్ బి.సుందరరావు సీ హెచ్ ఓ చొక్కాపు రామా రావు,మండల పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీరు, మండలంలో పలువురు ఎంపీటీసీలు,సర్పంచులు తదితరులు హాజరయ్యారు.

ఎండలో మండుతున్న ఉపాధి హామీ కూలీలు

ఆనందపురం, మే 30, మేజర్‌న్యూస్: మండలంలో అనేకచోట్లఉపాధి హామీ కూలీలు ఎండను తట్టుకోలేక చెట్టు నీడనె సేదతీరుతున్నారు ఇదివరకు కూలీల కు నీడ నిమిత్తం తార్పాన్లు, మంచినీళ్లు అందించే వారు ,ప్రస్తుతం రోహిణీకార్తె కార ణంగా రోజు రోజుకి 45 డిగ్రీలుతొ ఎండలు తీవ్రరూపం దాల్చడం తో కూలీలు ఎండవేడికి తట్టుకోలేక పోతున్నారు . పని చేస్తున్న ప్రదేశంలో ,కనీసం తాగునీరు టెంట్లు వంటి కనీస సదు పాయాలు కూడా ఏర్పాటు చేయలేదని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నీడ లేని కారణంగా పనులు చేసే కొన్నిచోట్ల చెట్టు నీడ కూడా కరువైందని అందువల్ల ఇబ్బందులు పడుతున్నామని ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు పనిప్రదేశంలో కూలీలకు కనీసవసతులు కల్పించి ఉపాధి హామీ కూలీలకు సదుపాయాలు ఏర్పాటు చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని ,ఇకనైనా అధికారుల స్పందించి, మంచినీళ్లుటెంట్లు వేయాలనిఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

జూన్ 1వ తేదీ హనుమజ్జయంతి

విజయనగరం టౌన్, మే 30, మేజర్‌న్యూస్: వైశాఖ మాస బహుళ దశమి సందర్భంగా జూన్ 1 శనివారం రోజున' హనుమజ్జయంతి' నిర్వహిస్తున్నట్లు ' శ్రీ పంచముఖాంజనేయ స్వామి దేవాలయం ' కమిటీ ప్రాజెక్టు చైర్మన్ మడిపల్లి వెంకటాచలం తెలిపారు. గురువారం దేవాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హనుమజ్జయంతి సందర్భంగా శనివారం ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు , సింధురార్చన, లక్ష తమలపాకులతో అర్చన జరుగుతాయని చెప్పారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి మహా అన్న ప్రసాద వితరణ సుమారు 7 వేల మందికి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కన్వీనర్ కామరాజు మాట్లాడుతూ సాయంత్రం 5 గంటల కు చిన్నపిల్లలతో సింధురార్చన కార్యక్రమం జరుగుతుందని, అనంతరం 27 రకాల పిండివంటలు తో స్వామి వారికి నివేదన ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులెల్లరు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా హనుమజ్జయంతి కరపత్రాలు విడుదల చేసారు. కమిటీ సభ్యులు పెంటపాటి రమేష్,నాదం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో యోగా పోటీలు

దుంబ్రిగుడ, మే 30, మేజర్‌న్యూస్: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మండలంలోని స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు, చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం చిన్నారులకు యోగ పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో సుమారు 30 మంది చిన్నారులు పాల్గొన్నారు. గ్రంథాలయ శాఖ అధికారిని ఎస్ సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు యోగా, వ్యాయామంతో పాటు ఆటలు కూడా ఆడుతుండా లన్నారు. దీనివల్ల శారీరక దృఢత్వం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీ చార్జింగ్ నెటవర్క్ మెరుగుకు కృషి

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: ఈవీ ఛార్జింగ్ నెట్ వర్క్ ను మెరుగుపరచడానికి ఎంజీ ఇండియా, హెచ్పీసీఎల్ భాగస్వామ్యం అయిందని ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రిక్ సంచారానికి విజయవంతంగా పరివర్తన చెందడానికి కీలకం దృఢమైన ఈవీ పర్యావరణ వ్యవస్థ ఉండాలని ఈ వీ రంగంలో ముందస్తు చర్యగా ఎంజీ శక్తివంతమైన ఈవీ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో ముందుందన బ్యాటరీ రీసైక్లింగ్ అండ్ ఎలక్ట్రిక్ వాహనాల పూర్తి సుస్థిరత కోసం బ్యాటరీ రెండవ జీవిత కాల పరిష్కారాలను అధనంగా మా పర్యావరణ వ్యవస్థభాగస్వాములతో పాటు ఈవీ ఛార్జింగ్ స్పేషన్స్ విస్తృతమైన నెటవర్క్ ను తయారు చేయడానికి పనిచేస్తున్నామన్నారు. ఎంజీ మోటార్ ఇండియాతో ఈ భాగస్వామ్యం ద్వారా హెచ్పీసీఎల్ దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయబడన తమ ఛార్జిర్స్ వినియోగానో పెంచడానికి ఎంజీ వాహనాలను సమన్వయం చేస్తుందన్నారు.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి

త్రికాల పంచామృతాభిషేకం

విశాఖపట్నం, మే 30, మేజర్‌న్యూస్: నేటి శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 20మంది ఉభయదాతలు పాల్గొన్నారు. మరియ నేడు శ్రీ అమ్మవారికి ప్రీతి కరమైన లక్ష్మవారం అయినందున భక్తులు అధిక స0ఖ్యలో పాల్గొన్నారు. పై ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, అన్నదానం విరాళములు కొరకు, అకౌంట్ నెం.060810011050085, కోడ్ 0806081లో చెల్లించవచ్చును. శాశ్వత పూజలు పంచామృతఅభిషేకం, క్షీరాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తరం, కొరకు మరియు ఇతర వివరములకు 0891 2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించ వచ్చును. ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు: 8985515989 మరియు మెయిల్ ID endow-eokanaka@gov.in ద్వారా పంపవచ్చును. లేదా aptemples.ap.gov.in వెబ్ సైట్ నందు బుక్ చేసుకొనగలరు.

అన్ని దానాల కన్నా అన్నదానమే మిన్న

కే కోటపాడు, మే 30, మేజర్‌న్యూస్: అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ వేగి రామారావు అన్నారు. ప్రతి గురువారం శిరిడి సాయిబాబా మందిరంలో పేదవారికి ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. ప్రతి గురువారం పుట్టినరోజుగాని, పెళ్లిరోజు గాని పురస్కరించుకొని ఈ బాబా టెంపుల్ లో ఆయా దాతలు సహకారంతో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.అనంతరం షిరిడి సాయిబాబా కి పూజలు నిర్వహించి, హారతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 33/11 కేవీ చిట్టివలస ఫీడర్

పరిధిలో విద్యుత్ అంతరాయం

తగరపువలస, మే 30, మేజర్‌న్యూస్: పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు 33/11కేవి చిట్టివలస సబ్ స్టేషన్ లో 11కేవీ తగరపువలస ఫీడర పై మెంటెనెన్స్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని చిట్టివలస ఎ. ఈ. రవి తెలిపారు. కొండపేట, పంప్ హౌస్ లైన్, జ్యూట్ మిల్ కోర్టర్స్, సంతపేట, గణేష్ థీయటర్ రోడ్, ఫుట్ బాల్ గ్రౌండ్ ఏరియా గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగును. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

చిటికె వ్యాధి నివారణ టీకాల

కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

మాడుగుల, మే 30, మేజర్‌న్యూస్: చిటికె వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని గొర్రెలు, మేకల పెంపకం దారులు సద్వినియో గపరచుకో వాలని పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్. నరసింహులు తెలియజేశారు. గురువారం మండలంలోని గొటివాడ అగ్రహారం, సత్యవరం గ్రామాలలో జరుగుతున్న చిటికె వ్యాధి టీకా కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ గ్రామాల్లో 340 గొర్రెలు, మేకలకు ఈ టీకాలు వేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటి వరకు మండలంలో 6540 గొర్రెలు, మేకలకు చిటికె వ్యాధి నివారణ టీకాలు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల ఏరియా సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టినాయుడుతో పటు పశుసంవర్ధక సహాయకులు మోదినాయుడు, చంద్రరావు పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూముల 2 కిలోమీటర్ల వరకు రెడ్ జోన్

అనపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, మే 30, మేజర్‌న్యూస్: రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు అనకాపల్లి మండలం శంకరం గ్రామం కలెక్టరేట్ వద్దగల ఫ్యూచర్ వరల్డ్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్స్ చుట్టుపక్కల 2 కిలోమీటర్ల మేర రెడ్ జోన్‌గా ప్రకటించారని అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలియజేశారు. ఈ ప్రకటన ద్వారా స్ట్రాంగ్ రూమ్‌ల చుట్టూ ఉన్న గగనతలంలో అనధికార డ్రోన్ కార్యకలాపాలను 2 కిలోమీటర్ల మేర నిషేధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ రెడ్ జోన్ నిబంధనలు వెంటనే అమలులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించినారు. ఈ రెడ్ జోన్ నిబంధనలు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అమలులో ఉంటాయని అన్నారు. ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమించిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

విశాఖపట్నం పోర్టు అధారిటీలో ఘనంగా

ప్రారంభమైన ప్రపంచ పర్యావరణ వారోత్సవాలు

10 లక్షల మొక్కల లక్ష్యం

సూర్య ప్రతినిధి, విశాఖపట్నం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వారోత్సవాలను విశాఖపట్నం పోర్టు అధారిటీలో గురువారం అర్ధవంతంగా, ఘనంగా ప్రారంభించారు. పోర్ట్ చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు సమర్ధవంతమైన నిర్వహణలో విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో కాలుష్యాన్ని నివారించేందుకు పోర్టు ముందుకు వెళుతోంది. ఇందుకోసం పోర్టు పరిసరాల్లో గాలి, ధూళి, నీరు, ఇంధన కాలుష్యాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన ప్రణాలికలను అమలు చేస్తోంది. పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా విశాఖపట్నం పోర్టు అధికారులు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి 30-05-2024 న శ్రీకారం చుట్టారు. రానున్న రోజుల్లో 10 లక్షల మొక్కలను నాటాలని పోర్టు లక్ష్యాన్ని నిర్ధేసించుకొంది. ఈ కార్యక్రమాన్ని సీ హార్స్ కూడలి నుంచి హెచ్ 7 కూడలి మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోర్టు సాధారణ పరిపాలనా విభాగం మరియు ఆర్థిక విభాగం అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోర్టు చేపడుతున్న ఈ కార్యక్రమాలు పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణ కోసం పోర్టు అథారిటీ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. ఈ సందర్భంగా వారం రోజుల పాటు పర్యావరణ

పరిరక్షణలో అందరినీ భాగస్వాములను చేసే పలు కార్యక్రమాలకు పోర్టు రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా పోర్టు ఉద్యోగులకు పర్యావరణ పరిరక్షణలో మమేకం చేసేందుకు ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులకు ఎస్సే రైటింగ్, క్విజ్ మరియు పెయింటింగ్ పోటీలను నిర్వహిస్తోంది. పర్యావరణ పరిరక్షణ కోసం పోర్టు ఇస్తున్న ప్రాధాన్యత పోర్టు చేపడుతున్న అంశాలను పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ మీడియాకు అందజేశారు.

కృష్ణంరాజుపేట రామాలయంలో గోపూజ, భూ సుపోషన కార్యక్రమం

భీమునిపట్నం, మే 30, మేజర్‌న్యూస్: భీమిలి మండలం, కృష్ణంరాజుపేట రామాలయంలో గ్రామ వికాస సమితి రాష్ట్ర ప్రముఖ శ్రీ తిరుపతయ్య విశాఖపట్నం జిల్లా గ్రామ వికాస సమితి ప్రముఖులు గాడు వెంకటప్పడు ఆధ్వర్యంలో గణపతి పూజ అనంతరం "గోపూజ" చేయడం జరిగింది.. అనంతరం "భూ సుపోషన"కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు యువతీ,యువకులు తమ తమ పొలాల్లో కొంత మట్టిని తీసుకుని వచ్చి భూ సుపోష న పూజ కార్యక్రమం జరిగింది. గ్రామ వికాస సమితి రాష్ట్ర ప్రముఖ శ్రీ తిరుపతయ్య మాట్లాడుతూ సర్వ శక్తిమంతుడగు శ్రీ పరమేశ్వరుని మన పూర్వీకులు తలంచి నా క్షేమం, నా కుటుంబ క్షేమం, నా గ్రామ క్షేమం, నా దేశ క్షేమం కోరుతూ పర్యావరణ పరిరక్షణ కోసం రసాయనక ఎరువుల వాడకం తగ్గించి, ప్లాస్టిక్ వాడకం తగ్గించి, మొక్కలు నాటి చెట్లు పెంచుతానని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం చేస్తానని, పవిత్రమైన గోపూజ భూమి సుపోసన పూజ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతి యువకులు చే ప్రమాణం చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా పశు గణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు, సింగన్న బంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, సింగన్న బంధ గ్రామ ప్రముఖలు సురాల వెంకట్రావు, గుడ్డాల ఎల్లయ్య, గాడు తాతి నాయుడు, నీలాపు సూర్యనారాయణ, గాడు వెంకట్రావు,కరుబుక్త ఈశ్వరరావు, బోని గణేష్, గాడు సన్యాసినాయుడు, బోని జగదీశ్వరరావు మరియు గ్రామ వికాస సమితి సభ్యులు పాల్గొన్నారు.

పెద్దబొడ్డేపల్లిలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

సరైన పత్రాలు లేని 37 వాహనాలు, 3 లీటర్ల నాటు సారా పట్టివేత

నర్సీపట్నం, మే 30, మేజర్‌న్యూస్: నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్ద బొడ్డేపల్లిలోని యాతపేటలో నర్సీపట్నం డిఎస్పీ జి ఆర్ ఆర్ మోహన్ సారధ్యంలో పోలీసులు గురువారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. రికార్డులు సరిగా లేని ఒక ఆటో, 36 ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అంతేకాక మూడు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మోహన్ మాట్లాడుతూ, కార్డన్ అండ్ సెర్చ్ లో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన వాహనాలను సరైన పత్రాలు చూపించి వాహనదారులు పట్టుకెళ్లవచ్చన్నారు. సరైన రికార్డులు లేని వాహనాలపై కేసులు నమోదు చేసి విచారణ చేపడతామన్నారు. నర్సీపట్నం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించామని, దీనిలో భాగంగా రికార్డులు లేని వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, నాటు సారా, గంజాయి కలిగిన వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో నిర్వహించిన తనిఖీలలో రికార్డులు లేకుండా పట్టుబడిన 9 వాహనాలపై కేసులు నమోదు చేశామన్నారు. గంజాయి, నాటుసారా రవాణాకు రికార్డులు లేని వాహనాలను వినియోగిస్తున్నారని మా దగ్గర సమాచారం ఉందని, అటువంటి వాహనాలను గుర్తించి సీజ్ చేస్తున్నామన్నారు. మరిన్ని చోట్ల తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు 144సెక్షన్ అమల్లో ఉందని, నలుగురికి మించి ఎక్కడా ప్రజలు గుమిగూడ కూడదని, ప్రజలు అర్థం చేసుకొని పోలీసులకు సహకరించాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ఫలితాలపై బెట్టింగులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించామని, ఎక్కడ ఎటువంటి అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని, ఈ చర్యలు శాంతియుత ప్రజా జీవనానికి, శాంతి భద్రతల పరిరక్షణకే గాని ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశం కాదని, ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ కాంతి కుమార్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

ఆసుపత్రి తీరు మారకపోతే ధర్నాలు తప్పవు

సంతబొమ్మాళి, మే 30, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేందుకు ప్రభుత్వం రూ. కోట్లతో అన్ని సదుపాయాలు కల్పించినప్పటికీ నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయానికి సిబ్బంది వైద్య సేవలు అందించడంలో విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పత్రికలలో గురువారం ప్రచురితమైన కథనాలు మేరకు డిఎం అండ్ హెచ్ ఓ మీనాక్షి ఆదేశాలతో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎం ప్రసాద్ విచారణ జరిపేందుకు నౌపడ పీహెచ్సీకి వచ్చారు. వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ నందిని తోపాటు సిబ్బందితో విచారణ జరిపి లిఖితపూర్వకంగా స్టేట్మెంట్లు తీసుకున్నారు. అయితే అదే సమయానికి స్థానికులు ఆసుపత్రికి చేరుకొని విచారణకు వచ్చిన అధికారులను నిలదీశారు. పేరుకే 24 గంటలు ఆసుపత్రి అని సమయానికి వైద్య సిబ్బంది ఎవరు అందుబాటులో ఉండడం లేదని మండిపడ్డారు. బుధవారం నిండు గర్భిణీ పురుటు నొప్పుల, రక్తస్రావంతో హాస్పిటల్ కి వచ్చినప్పుడు ఆసుపత్రిలో సిబ్బంది లేని తీరుని స్థానికులు ఖండించారు. అర్హత లేని సిబ్బందితో ఓపి విభాగం నడిపిస్తున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇద్దరు డాక్టర్లు ఉన్నప్పటికీ ఓపీలు చూడటం లేదని ఏసి రూమ్ లో కూర్చోవడం తప్ప వైద్య సేవలు అందించడం లేదని వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా వైద్య సిబ్బంది ఉండడం లేదని, అత్యవసర పరిస్థితుల్లో కూడా రాకుండా రిఫర్ పేరుతో విధులకు దుమ్మా కొడుతున్నారని మండిపడ్డారు. నౌపడ పీహెచ్సీ పరిధిలో 22,515 మంది ప్రజలు ఉన్నారని, సుమారుగా ఈ పీహెచ్ కు ప్రభుత్వం రూ. 12 లక్షలు వేతనాలు

- ఆస్పత్రి సిబ్బంది అందుబాటులో లేకపోతే ఆందోళన తప్పదు

- ఎంక్వైరీ కొచ్చిన డిప్యూటీ ఎం అండ్ హెచ్ ఓ కు స్థానికులు ఫిర్యాదు

చెల్లిస్తున్న ప్రయోజనం లేకుండా రోగులు ఆర్ఎంపీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నామని తెలిపారు. గతంలో ఒకే వైద్యాధికారి ఉన్నప్పటికీ ఈ ఆసుపత్రిలో ప్రసవాలు, కుటుంబ నియంత్రణలు, సక్రమంగా జరిగేదని ఇప్పుడు ఇంతమంది సిబ్బంది ఉన్నప్పటికీ రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆసుపత్రి పని తీరు పై పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు విరుచుకుపడ్డారు. స్టాఫ్ నర్స్ కొరత ఉందని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై డిప్యూటీ డిఎంహెచ్వో స్థానికుల నుండి లిఖితపూర్వకంగా ఫిర్యాదు ను తీసుకున్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని అధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్ రెడ్డి, జనపన అప్పలరాజు, భాస్కర్ దాస్, లింగరాజు, మహంతి రాజు, వీర్రాజు,అప్పన్న, స్థానిక యువత పాల్గొన్నారు.

పెదముషిడివాడలో పోలీస్ అవగాహన సదస్సు

పరవాడ, మే 30, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరిగే సమయంలో ప్రభుత్వ నిబంధన మేరకు కోడ్ తొలగింపు వరకు కూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని పరవాడ డిఎస్పి సత్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి పెదముషిడివాడ గ్రామంలో ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ముందుగానే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో డిఎస్పి సత్యనారాయణ, సీఐ బాల సూర్యరావు తదితరులు ప్రజలకు ఎన్నికల కోడ్ నిబంధనలు మరియు శాంతి భద్రతలపై అవగాహన కలిగించారు .ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్లో అలాంటివారు ఎవరైనా కనిపిస్తే సమీప పోలీస్ స్టేషన్కు తెలపాలని తమ కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎస్సైలు మల్లేశ్వరరావు, శ్యామల రావు,పెద ముషీడివాడ గ్రామంలో పలువురు ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హిందీ పరీక్షల పరీక్ష రుసుము

చెల్లించుటకు ఆఖరి తేదీ జూన్ 15

భీమునిపట్నం, మే 30, మేజర్‌న్యూస్: భీమిలి ఆదర్శ హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యంలో హిందీ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించడమైనవి. వేసవి సెలవులు ఏప్రిల్ 24వ తారీఖు నుండి ప్రతిరోజు గంటా శ్రీనివాసరావు అధికార నివాస భవనంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతూ ఉన్నవి. దక్షిణ భారత హిందీ ప్రచార సభ, చెన్నై వారి హిందీ పరీక్షలైన హిందీ పరిచయ్, ప్రాథమిక, మధ్యమిక, రాష్ట్ర భాష, ప్రవేశిక, రాష్ట్ర భాషా విశారద పూర్వార్ధ, ఉత్తరార్ధ, రాష్ట్ర బాషా విశారద ఉత్తరార్ధ, రాష్ట్ర బాషా ప్రవీణ పూర్వార్ధ, రాష్ట్ర భాషా ప్రవీణ ఉత్తరార్ధ పరీక్షలు సెప్టెంబర్ రెండవ శనివారం మరియు రెండవ ఆదివారాల్లో జరగబోవు పబ్లిక్ పరీక్షలకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా జూన్ 15వ తారీకు వరకు చెల్లించవచ్చును. పది రూపాయలు అపరాధ రుసుముతో జూన్ 25వ తేదీ వరకు చెల్లించవచ్చును. పరీక్షలకు సంబంధించి ఇతర వివరాల వరకు వివరాలకు 8985897419 నెంబరును సంప్రదించవల సినదిగా భీమిలి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్ల సూర్య రామకృష్ణారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పైన పేర్కొన్న తొమ్మిది పరీక్షలకు పండిత్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో జరుగునని తెలిపారు.

అపార్ట్మెంట్ పిట్టగోడ నుంచి కిందపడి వ్యక్తి మృతి

భీమునిపట్నం, మే 30, మేజర్‌న్యూస్: అపార్ట్మెంట్ పిట్ట గోడ నుండి కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జీవీఎంసీ పరిధి తగరపువలస బాలాజీ నగర్ లో జరిగింది. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తగరపువ లస, బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్న నీలాపు శ్రీను (37) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. తగరపు వలస బాసర కాలేజీ దగ్గర ఒక అపా ర్ట్మెంట్ లో తన భార్య పిల్లలతో నివాసం ఉంటున్నారు. బుధవారం సాయంత్రం భార్య పిల్లలతో కలిసి చిప్పాడ పండక్కి వెళ్లి రాత్రి 9 గంటల సమయంలో శ్రీను ఇంటికి వచ్చేసాడు. కాగా రాత్రి 12 గంటలకు బాలాజీ నగర్ లో ఉన్న అపార్ట్మెంట్ సెక్యూరిటీ శ్రీను వాళ్ల భార్యకు మీ ఆయన మేడ మీద నుండి కింద పడిపోయినట్లు చెప్పడంతో చిప్పాడు నుంచి శ్రీను భార్య రాజేశ్వరి తన కుటుంబ సభ్యులతో ఇంటికి వచ్చి చూడగా శ్రీను అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే 108కు ఫోన్ చేయగా వాళ్ళు వచ్చి చూసి మృతి చెందినట్లు చెప్పారు. దాంతో వాచ్ మెన్ ను రాజేశ్వరి అడగ్గా బుధవారం రాత్రి 12:30కు తను సెల్లార్ లో పడుకొని ఉండగా శబ్దం వినిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా శ్రీను కింద పడి ఉన్నట్లు చెప్పాడు. మేడ మీదకు గాలి కోసం వెళ్లి పిట్టగోడపై కూర్చొని అదుపుతప్పి కింద పడిపోయినట్లు రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సి. ఐ. రమేష్ తెలిపారు.

సంతోషిమాత ఆలయంనకు మైక్ సెట్ వితరణ

గాజువాక, మే 30, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని పెద్ద నడుపూరులో ఉన్న సంతోషిమాత ఆలయమునకు మైక్ సెట్ వితరణ చేశారు. గురువారం నాడు పెద్ద నడిపూరు సంతోషి మాత ఆలయం కు 72వ ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) మైక్ సెట్ ను ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో భాగంగా సంతోషిమాత ఆలయంలో మైక్ సెట్ లేదు అని తెలియడంతో అమ్మవారి ఆలయమునకు మైక్ సెట్ ను అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ కమిటీ సభ్యులు సిరట్ల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ టీకాపై అపోహ వద్దు

- టీబీ నివారణకు బీసీజి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోండి

- ధారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి

పాడేరు, మే 30, మేజర్‌న్యూస్: బీసీజీ టికా పై ఎటువంటి అపోహలు పడవద్దని టీబీ నివారణకే బీసీజి టీకా వేసుకోవాలని ప్రచారం చేస్తు దారేల గ్రామా పంచాయతి వ్యాప్తంగా జరుగుతున్న బీసీజి వాక్సిన్ గురువారం చీకుచింతా లో సర్పంచ్ పర్యవేక్షణలో చేశారు, ఈ కార్య క్రమన్ని ఉద్దేశిస్తూ సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతు... బీసీజీ వాక్సిన్ ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దిని వల్ల టీబీ రాకుండా నివారణ చేసుకోవచ్చని రక రకాల చెడు వ్యసనాల వాళ్ళ టీబీ కానీ నోటి క్యాన్సర్ కానీ వస్తున్నాయని మన ఆరోగ్యం మనదే భాధ్యత అని వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల టీబీ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ ఉపయోగ పడుతుంది అని, ఇమ్యూనిటీ సామర్థ్యం పెంచుకోవడానికి ఉపయోగ పడుతుంది అని సర్పంచ్ పాండు రంగ స్వామి అన్నారు. ఈ కార్య క్రమంలో లో ఏంఎల్ హెచ్పి తులసి, సెక్రటరీ అర్జయ్య, ఇంజినీరింగు ఆశిస్టాంట్ గిరీష్ దొర, ఏఎన్ఎం రాజేశ్వరి, కాంత, ఆశ వర్కర్ల తది తరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన అమలు

తీరుపై అవగాహన శిక్షణ

దుంబ్రిగుడ, మే 30, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, హైస్కూల్స్ లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గురువారం అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా జిల్లా ఎండిఎం డైరెక్టర్ , ఎండీఎం కోఆర్డినేటర్ లు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులతో విద్యార్థులకు ఏ విధంగా రుచికరమైన వంటలను వండి పెట్టాలనే దానిపై, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి,మధ్యాహ్న భోజన కార్మికులకు వంటల పోటీలను నిర్వహించారు. అనంతరం స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎస్ సుందర్ రావు మాట్లాడుతూ వంట చేసేటప్పుడు మనం మన ఇంట్లో ఏవిధంగాపరిశుభ్రత పాటిస్తమో అదేవిధంగా పాఠశాలల్లో కూడా కచ్చితంగా వంట సామాగ్రిలతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు తినే విధంగా రుచికరంగా ఉండి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎం ఐ ఎస్ నారాయణ, సి ఆర్ పిలు ,సిబ్బంది , మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.